
Follow: @ANNTELUGU
ANN తెలుగు
20-01-2025
# మహా పత్రిక
సోమవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 49 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



రూ.450 కోట్లతో విశ్వనగరంలో

## ఐటీ పార్క్ నిర్మాణం

### హైదరాబాద్‌కు పెట్టుబడుల వరద

క్యాపిటల్ ల్యాండ్ గ్రూప్ ప్రతినిధులతో సీఎం రేవంత్ బృందం భేటీ

యువతకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతే లక్ష్యంగా పెట్టుబడుల ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో భాగంగా హైదరాబాద్లో రూ.450 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ముందుకొచ్చింది. సీఎం సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్‌లో మూడో రోజు పర్యటిస్తోంది. అందులో భాగంగా క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహా రాష్ట్ర బృందం సమావేశమైంది.

మిగతా 2లో

**టాప్ న్యూస్**

రైతు భరోసాలో తప్పిదం జరగకుండా

### పకడ్బందీ చర్యలు

- రైతు బంధు పథకంలో రూ. 25 వేల కోట్ల దుర్వినియోగం
- మంత్రి జూపల్లి కృష్ణారావు



02

### మా అమ్మకు పద్మ అవార్డు ఇవ్వాలి

- సీనియర్ నటుడు నరేష్
- గతంలో ఢిల్లీలో ప్రయత్నించినా రాలే
- ఈసారైనా విజయ నిర్మలకు ఇవ్వాలి



03

### స్వాతి విడాకులు?


- టాలీవుడ్‌లో మరో బ్రేకప్ స్టోరీ
- నెట్టింట చర్చ



03

# కిషన్ రెడ్డికి హైకమాండ్ క్లాస్

## బీజేపీ అధ్యక్షుడి రేసులో ఈటల వ్యాఖ్యలపై అధిష్టానం సీరియస్.. కమలం పార్టీలో షాక్ సండే



ఆ ఒక్కటీ మాట్లాడొద్దు.. ఎందుకు వివాదాలకు కారణమవుతున్నారు?

ముఖ్యనేతలందరికీ ఫోన్లు..

పార్టీ క్రమశిక్షణ దాటొద్దంటూ హెచ్చరికలు

ఎవరూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షపదవిపై మాట్లాడొద్దని ఆల్టిమేటం.. మేం చెప్పిందే ఫైనల్..

ఎవరు మాట్లాడినా ఇదే చివరి హెచ్చరిక

అధిష్టానం ఫోన్లతో ఖంగుతిన్న కీలకనేతలు

03

“ కమలం పార్టీలో నయా సంచలనం. కీలకనేతలకు హైకమాండ్ నుండి ఆదివారం ఒక్కసారిగా వచ్చిన ఫోన్లు కలకలం రేపాయి. బిజెపి అధ్యక్షుడి రేసులో ఈటల ఉన్నారని, ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉండాల్సిన అవసరం లేదంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షపదవిపై మనసులో మాట బయటపెట్టిన కేంద్రమంత్రి, ప్రస్తుత అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై అధిష్టానం ఓ రేంజిలో ఫైర్ అయినట్లు తెలిసింది. మునుపెన్నడూ లేని రీతిలో అధిష్టానం ఆగ్రహం ప్రదర్శించినట్లు తెలిసింది. మీరెందుకు వివాదాలకు కారణం.. అవుతున్నారు? ఆ విషయంపై మాట్లాడొద్దని చెప్పాం కదా అంటూ ఓ జాతీయ నేత తీవ్రస్థాయిలో ఆగ్రహం ప్రదర్శించినట్లు తెలిసింది. అధిష్టానం ప్రకటించేవరకు, నిర్ణయం తీసుకునేవరకు ఎవరూ దీనిపై మాట్లాడొద్దంటూ ఆల్టిమేటం జారీచేసినట్లు తెలిసింది.

- మహా, హైదరాబాద్



### ఇళ్లను కూల్చడం ఆపకపోతే ఖబడ్దార్

ఎంపీ ఈటల స్ట్రాంగ్ వార్నింగ్

03



### మహాకుంభ మేళాలో అగ్ని ప్రమాదం


పేలిన రెండు గ్యాస్ సిలెండర్లు

18 టెంట్లకు అంటుకున్న మంటలు

ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్న అధికారులు

సీఎం యోగీ ఆదిత్యనాథ్‌తో మాట్లాడిన ప్రధాని

07



### షూటర్ మను భాకర్ ఇంట్లో విషాదం

రోడ్డు ప్రమాదంలో అమ్మమ్మ, మామయ్య దుర్మరణం..!

08

## పసుపు బోర్డు కోసం అలుపెరుగని పోరాటం చేశా

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

నేను ఎంపీగా ఎన్నికైన నెలరోజుల్లోనే కేంద్రమంత్రికి లేఖరాశా

పసుపుబోర్డుపై మేం డిమాండ్ చేసినపుడు అర్వింద్ పాలిటిక్స్‌లోనే లేరు

బీజేపీ కార్యక్రమంలా పసుపుబోర్డు ప్రారంభోత్సవం



**నిజామాబాద్, మహా:** పసుపుబోర్డు కోసం తాను గతంలో త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని, పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే పసుపు ఆధారిత పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి కృషి చేశానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. క్వింటాలు పసుపుకు రూ. 15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పసుపు దిగుమతులపై నియంత్రణ విధించాలని సూచించారు. ఈ రెండు చేసినప్పుడే పసుపు బోర్డుకు సార్థకత ఏర్పాడుతుందని, అప్పుడే పసుపు రైతులకు సంపూర్ణ న్యాయం లభిస్తుందని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## డిప్యూటీ సీఎం లోకేష్?

### బాబు గారూ.. ఎందుకు లేటు

ఒత్తిడి పెంచుతున్న పసుపు క్యాడర్.. ఫిబ్రవరిలో ముహూర్తం




**అమరావతి, మహా:** నారా లోకేష్.. నారా లోకేష్.. ఇపుడీ పేరు ఏపీలో మోతమోగుతోంది. ఎన్నో ఢక్కా మొక్కీలు తిని, రాజకీయ వారసత్వం అంతులేని వైభవం ఉన్నా ఎన్నో అవమానాలు ఎదుర్కొని రాటుదేలిన లోకేష్.. ఇపుడు ఎపిలో హాట్ టాపిక్ గా మారారు. ఓవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వచ్చినా.. దాని ప్రభావాన్ని మించి పల్లె టు అమరావతి దాకా లోకేష్ చర్చ జరుగుతుండడం పెరిగిన ఆయన ప్రాబల్యానికి, కఠోరశ్రమను పసుపు క్యాడర్ ఓన్ చేసుకుందనడానికి నిదర్శనం. నారా లోకేష్ కి ప్రమోషన్ వస్తుందా అది కూడా కేవలం నెల రోజులలో జరుగుతుందా అంటే జరుగుతున్న రాజకీయ పరిణామాలు బట్టి చూస్తే అలాగే ఉంది అంటున్నారు. నిజానికి నారా లోకేష్ ఈ రోజుకు టీడీపీలో నంబర్ టూ గా ఉన్నారు. ఆయన స్థానం అక్కడ అత్యంత కీలకం. చంద్రబాబు తరువాత ప్లేస్ లో ఉన్నారు ఆయనను భవిష్యత్తు నేతగా అంతా గుర్తించి గౌరవిస్తున్నారు. జనసేన మంత్రులు ముగ్గురు బీజేపీ మంత్రి ఒకరు మినహాయించి మిగిలిన 19 మంది మంత్రులు సీనియర్లు జూనియర్లు అన్న తేడా లేకుండా లోకేష్ కి చంద్రబాబు తో సరి సమానంగా గౌరవం ఇస్తున్నారు. ఆ మధ్యన లోకేష్ అమెరికా టూర్ కి వెళ్ళి ఏకంగా పద్దెనిమిది మంది కేబినెట్ మంత్రులు అంతా లోకేష్ ఇంటికి వెళ్ళి మరీ ఆయనను అభినందించి వచ్చారు.

మిగతా 2లో

### అనుమతులు ఎలా.. ఎవరిచ్చారు?

యెధేచ్ఛగా ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న అక్రమార్కులు..

పట్టించుకోని సంబంధిత అధికారులు

06


### ఢిల్లీ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్

కీలక బాధ్యతలు అప్పగించిన రాహుల్

40 మందితో ఢిల్లీ స్టార్ క్యాంపెయినర్ జాబితా విడుదల

ఢిల్లీ ఓటర్లలో 40 శాతం తెలుగు ప్రజలే

03




## హైదరాబాద్‌లో భారీ ఐటీ పార్క్

### రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి

క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం చర్చలు

**మహా :** సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో రూ. 450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందు కొచ్చింది. హైదరాబాద్ లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.

మిగతా 2లో



## మహా కుంభమేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

**మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ**

**ఢిల్లీ, మహా:** ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా “భిన్నత్వం లో ఏకత్వానికి” ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు.. పేదలు, ధనవంతులు ఇలా అంతా కుంభ్‌లో ఏకమవుతారన్నారు.. చారిత్రాత్మకమైన మతపరమైన కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంపై ప్రధాని మోదీ ప్రశంసించారు. ‘యువ తరం దాని నాగరికతతో అనుసంధానం అయినప్పుడు, దాని మూలాలు బలపడతాయి.. దీంతో బంగారు భవిష్యత్తుకు భరోసా ఉంటుంది’ అని అన్నారు. ఆదివారం ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు.

మిగతా 2లో



# మహా కుంభమేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక




(మొదటిపేజీ తరువాయి)

ఇది ఈ సంవత్సరం మొదటి ఎపిసోడ్.. ఈ రేడియో కార్యక్రమంలో 118వ ఎపిసోడ్.. వాస్తవానికి, 'మన్ కీ బాత్' కార్యక్రమం నెలలో చివరి ఆదివారం ప్రసారం అవుతుంది.. కానీ ఈసారి చివరి ఆదివారం జనవరి 26 వస్తుంది.. గణతంత్ర దినోత్సవం రోజున వస్తుండటంతో ప్రధాని మోదీ ముందే ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడారు.. ఈ సందర్భంగా మహాకుంభ్, అంతరిక్షం, రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట నుంచి గణతంత్ర దినోత్సవం వరకు.. ఎన్నో విషయాల గురించి ప్రసంగించారు.

**ప్రధాని మోదీ ప్రస్తావించిన కీలక విషయాలివే**

మన్ కీ బాత్ ప్రతిసారీ నెలలో చివరి ఆదివారం జరుగుతుందని మీరు ఒక విషయం గమనించి ఉంటారు.. అయితే ఈసారి వారం ముందు నాలుగో ఆదివారం కాకుండా మూడో ఆదివారం నిర్వహిస్తున్నాము.. ఎందుకంటే వచ్చే ఆదివారం గణతంత్ర దినోత్సవం వస్తుంది.. ముందుగా దేశప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.. అంటూ ప్రధాని మోదీ అన్నారు. ఈసారి 'గణతంత్ర దినోత్సవం' చాలా ప్రత్యేకమైనదని ప్రధాని మోదీ అన్నారు. ఇది భారత గణతంత్ర 75వ వార్షికోత్సవం. ఈ ఏడాది రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయ్యాయి. మన పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ నేను నమస్కరిస్తున్నానంటూ మోదీ పేర్కొన్నారు.

మహాకుంభ పండుగ భిన్నత్వంలో ఏకత్వానికి సంబంధించిన వేడుక అని ప్రధాని మోదీ అన్నారు. కుంభ సంప్రదాయం భారతదేశాన్ని ఒకదానితో ఒకటి అనుసంధానం చేస్తుంది.. మహాకుంభ్‌లో యువత భాగస్వామ్యం పెరిగింది. ఈ సందర్భంగా గంగాసాగర్ జాతరను కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. గంగాసాగర్ జాతర సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. అయోధ్యలోని రామ మందిరంలో రామ లల్లాకు ప్రతిష్ఠాపన జరిగిన మొదటి వార్షికోత్సవంపై కూడా ప్రధాని మోదీ మాట్లాడారు.. ప్రాణ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. వారసత్వాన్ని కాపాడుకోవాలని, స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రధాని మోదీ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో దేశం కొత్త పుంతలు తొక్కుతున్నదని మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ అన్నారు. PIXXEL ప్రైవేట్ ఉపగ్రహం ఒక పెద్ద అచీవ్‌మెంట్ అని ప్రధాని మోదీ అన్నారు. స్పేస్ డాకింగ్ విజయవంతం అయినందుకు ఇస్రోను ప్రధాని మోదీ అభినందించారు. స్పేస్ డాకింగ్ చేసిన ప్రపంచంలోనే నాలుగో దేశంగా భారత్ అవతరించిందన్నారు. జనవరి 25ని జాతీయ ఓటర్ల దినోత్సవం అని ప్రధాని మోదీ అన్నారు. ఈ రోజు ముఖ్యమైనది ఎందుకంటే ఈ రోజున భారత ఎన్నికల సంఘం స్థాపించబడింది. మన రాజ్యాంగ నిర్మాతలు మన ఎన్నికల కమిషన్‌కు, రాజ్యాంగంలో ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట వేశారు. ఎన్నికల సంఘం మన ఓటింగ్ ప్రక్రియను ఆధునీకరించింది.. బలోపేతం చేసిందంటూ చెప్పారు.. స్టార్టప్ ఇండియా కొద్ది రోజుల క్రితమే 9 ఏళ్లు పూర్తి చేసుకుందని ప్రధాని మోదీ అన్నారు. గత 9 సంవత్సరాలలో మన దేశంలో సృష్టించబడిన స్టార్టప్‌లలో సగానికి పైగా టైర్ 2, టైర్ 3 నగరాలకు చెందినవని.. ఇది విన్నప్పుడు ప్రతి భారతీయుడి హృదయం సంతోషిస్తుందన్నారు.. మన స్టార్టప్ సంస్కృతి పెద్ద నగరాలకే పరిమితం కాదని.. అన్ని చోట్లకు వస్తరిస్తుందని తెలిపారు.




## రైతు భరోసాలో తప్పిదం జరగకుండా పకడ్బందీ చర్యలు

- రైతు బంధు పథకంలో రూ. 25 వేల కోట్ల దుర్వినియోగం
- మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, మహా:** సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలు నీరుగారకుండా యంత్రాంగం పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన రైతు బంధు పథకంలో 25 వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. రైతు భరోసాలో ఇలాంటి తప్పిదం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని మనసులోని మాట బయటపెట్టారు. హైదరాబాద్‌లో ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, రైతు భరోసా కేవలం వ్యవసాయ యోగ్యమైన భూములకే ఇస్తామన్నారు. ఇక రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలులో గ్రామ సభ నిర్ణయాలు కీలకమన్నారు. ముఖ్యంగా అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు చేపట్టామని వివరించారు. గ్రామ సభల్లో వచ్చిన అభ్యంతరాలను కేవలం 10 రోజుల్లో అధికారులు నివృత్తి చేయాలన్నారు. రేషన్ కార్డుల సంఖ్యను ప్రభుత్వం తగ్గిస్తుందని కేవలం అపోహ మాత్రమేనన్నారు. రేషన్ కార్డు జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారందరికీ ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం కూడా అలాంటిదేనన్నారు. ఇళ్లు లేని నిరుపేదలు అందరి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేవలం ఏడాది కాలంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ. 6500 కోట్లు వడ్డీ చెల్లిస్తుందన్నారు. బీఆర్ఎస్ హయంలో కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు జరిగాయన్నారు.

## రూ.450 కోట్లతో విశ్వనగరంలో ఐటీ పార్క్ నిర్మాణం

### హైదరాబాద్‌కు పెట్టుబడుల వరద

క్యాపిటల్ ల్యాండ్ గ్రూప్ ప్రతినిధులతో సీఎం రేవంత్ బృందం భేటీ

యువతకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



(మొదటిపేజీ తరువాయి)

అనంతరం పెట్టుబడులకు ముందుకొచ్చినట్లు క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఈ మేరకు సంస్థ హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దాంతో నగరంలో లక్ష చదరపు అడుగల విస్తీర్ణంలో ఐటీ పార్క్‌ను క్యాపిటల్ ల్యాండ్ నిర్మించనుంది. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, బ్లూచిప్ కంపెనీల డిమాండ్కు అనుగుణంగా ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టనుంది. హైదరాబాద్లోని ప్రముఖ బిజినెస్ పార్కులైన ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్, ఎవ్యాన్స్ హైదరాబాద్, సైబర్ పెరల్ వంటివి క్యాపిటల్ ల్యాండ్ నిర్మించినవే.

**వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ తగ్గేదేలే**

హైదరాబాద్లో ఈ ఏడాది అందుబాటులోకి తెచ్చే విధంగా 25 మెగా వాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ రెండో దశ నిర్మాణాన్ని ఈ ఏడాది ప్రారంభించి 2028కి పూర్తి చేసేలా ప్రణాళిక చేస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రగతి శీల విధానాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూసుకెళ్తోందని క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులు తెలిపారు. బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం ఒక మైలురాయి కానుందని వివరించారు.

## పసుపు బోర్డు కోసం అలుపెరుగని పోరాటం చేశా



(మొదటిపేజీ తరువాయి)

తూతూమంత్రంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కాదని, అందుకు తగిన సౌకర్యాలు, పరిశోధన సామర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలని సూచించారు. పసుపు బోర్డునే ఏర్పాటు చేయాలని తాము కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. తాము పసుపు బోర్డుపై డిమాండ్ చేసినప్పుడు బీజేపీ ఎంపీ అర్వింద్ రాజకీయాల్లో కూడా లేరని విమర్శించారు. పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని, ప్రోటోకాల్ ను పాటించలేదని, ఇది ప్రభుత్వ నియమ నిబంధనలను విరుద్ధమని స్పష్టం చేశారు. కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. పసుపు బోర్డును ఏర్పాటు చేయాలంటూ 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశానన్నారు. బోర్డు ఏర్పాటు మాత్రమే కాకుండా కనీస మద్ధతు ధరను ప్రకటించాలని, దిగుమతులపై నియంత్రణ విధించాలని కూడా కేంద్రానికి అనేక సార్లు వినతులు అందించానని అన్నారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదని, మద్ధతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని చెప్పారు.


### అర్వింద్ గాలిమాటలు

గాలి మాటలు మాట్లాడడం మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలని ఎంపీ అర్వింద్ కు సూచించారు. స్పైసెస్ బోర్డును బెంజ్ కారులాంటిదని, పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని గతంలో అర్వింద్ అన్నారని, పసుపును అవహేళన చేసిన అర్వింద్ కు ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడం వల్లే గతంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైందని, అది కూడా ఆయన గొప్పతనమని అర్వింద్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుందని, కానీ అది తన ఘనత అని ఆయన చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాగా, స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద గతంలో కేసీఆర్ 42 ఎకరాలు కేటాయించారని, ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జాక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని, అక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బాజిరెడ్డి జగన్ , నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్, మాజీ చైర్మన్ అలీమ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం లోకేష్?

### బాబు గారూ.. ఎందుకు లేటు

ఒత్తిడి పెంచుతున్న పసుపుక్యాడర్.. ఫిబ్రవరిలో ముహూర్తం




(మొదటిపేజీ తరువాయి)

అలా చూసుకుంటే ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వంలో కూడా అనధికారికంగా లోకేష్ నే నంబర్ టూ అని అంటారు. ఇక కూటమిలో టీడీపీ భారీ భాగస్వామి. ఆ పార్టీకి 134 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అంటే టోటల్ గా ఉన్న 175 సీట్లలో ఇది 76 శాతం గా చెప్పుకోవాలి. ఈ విధంగా టీడీపీ కూటమిలో అత్యంత బలంగా ఉన్నపుడు నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కావడానికి అడ్డేముంది. ఓ వైపు తమిళనాడులో ఉదయనిధిస్టాలిన్ కు డిప్యూటీసీఎంగా ప్రమోషన్ ఇచ్చారు స్టాలిన్. గతంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ స్థానంలో కేటీఆర్ కాబోతున్నారంటూ రెండు, మూడు మాసాలు మీడియాలో ఊహాగానాలు భారీగా సాగాయి. వీటిని ఒకదశలో కేసీఆర్ ప్రోత్సహించారు కూడా. సీనియర్ మంత్రులు, మంత్రిస్థాయి నేతలు కూడా కేటీఆర్ సీఎంగా ప్రమాణస్వీకారానికి ముహూర్తం పెట్టేశారు. తర్వాత పరిస్థితులు అంచనా వేసి.. కేసీఆర్ ఇంకో మూడు టర్మ్ లు నేనే సీఎం అని అసెంబ్లీ వేదికగా ప్రకటిస్తే గానీ చప్పుడు చల్లారలేదు. అయితే ఎపి పరిస్థితులు పూర్తి భిన్నం. ఓవైపు పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా ఉన్న నేపథ్యంలో టిడిపి భవిష్యత్తు కోసం లోకేష్ కు పదోన్నతి అనివార్యమని టీడీపీ శ్రేణులు బల్లగుద్దిచెబుతున్న మాట.


### ఒక్కసారిగా ఊపందుకున్న ప్రచారం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఇప్పుడిప్పుడే కుదురుకుంటోన్న ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త డిమాండ్ ఊపందుకుంటోంది. చంద్రబాబు కేబినెట్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉప ముఖ్యమంత్రిని చేయాలంటూ గళమెత్తే నాయకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నారా లోకేష్‌ను ఉప ముఖ్యమంత్రిని చేయాలనే డిమాండ్ తొలుత మహాసేన రాజేష్‌తో ఆరంభమైంది. లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలంటూ రాజేష్ డిమాండ్ చేశారు. భవిష్యత్ అవసరాల కోసం తప్పనిసరిగా ఈ దిశగా టీడీపీ అగ్ర నాయకత్వం ఖచ్చిత నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మైదుకూరులో పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి కూడా ఇదే డిమాండ్‌ను లేవనెత్తారు. ఉప ముఖ్యమంత్రిగా లోకేష్‌ను ప్రమోట్ చేయడానికి ఇదే మంచి సమయమనీ వ్యాఖ్యానించారు. అటు పార్టీ, ఇటు ప్రభుత్వంలో లోకేష్ చేస్తోన్న కృషిని వివరించారు. ఇప్పుడు తాజాగా నెల్లూరు జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సైతం ఈ ప్రతిపాదనలను బలపరిచారు. ఈ డిమాండ్లను సమర్థించారు. పార్టీ సీనియర్ నేతగా తన అభిప్రాయాన్నీ వెల్లడించారు. నారా లోకేష్ వైపు మొగ్గు చూపారు. నారా లోకేష్ బాబును డిప్యూటీ సీఎం చేయాలన్న పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి చేసిన ప్రతిపాదనను తాను సమర్థిస్తున్నానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ పదవికి నారా లోకేష్ వంద శాతం అర్హుడని అన్నారు. నారా లోకేష్ బాబులో ఉన్న ఈ పోరాట పటిమను చూసి తెలుగుదేశం పార్టీ కేడర్‌తో పాటు రాష్ట్ర ప్రజానీకం కూడా ఆయనకు అండగా నిలిచారని, ఆయన నాయకత్వాన్ని జైకొట్టారని చెప్పారు. డిప్యూటీ సీఎం పదవికి అన్ని విధాల అర్హుడైన నారా లోకేష్ పేరును పరిశీలించాలని పార్టీని కోరుతున్నానని పేర్కొన్నారు.

## మా అమ్మకు పద్మ అవార్డు ఇవ్వాలి

### సీనియర్ నటుడు నరేష్

- గతంలో ఢిల్లీలో ప్రయత్నించినా రాలే
- ఈసారైనా విజయనిర్మలకు ఇవ్వాలి



**మహా:** తన తల్లి విజయనిర్మలకు పద్మ అవార్డు ఇవ్వాలని, 46 సినిమాలు డైరెక్ట్ చేసిన ఏకైక మహిళా దర్శకురాలు విజయనిర్మల అని సీనియర్ నటుడు నరేష్ అన్నారు. ఆదివారం మీడియా సమావేశంలో పద్మ అవార్డులపై హాట్ కామెంట్స్ చేశారు. గతంలో నేను ఢిల్లీ స్థాయిలో అమ్మకు పద్మ అవార్డ్ కోసం ప్రయత్నించాను. కానీ అమ్మకు పద్మ అవార్డు రాలేదు. ఆవిడ పద్మ అవార్డ్ కోసం కేసీఆర్ రికమెండ్ చేశారు. నేను ఏ గవర్నమెంట్ ను విమర్శించడం లేదు. బీజేపీ వచ్చిన తరువాత నిజంగా ఆ స్థాయి ఉన్న వ్యక్తులకు ఇస్తున్నారు. అందుకు సంతోషంగా ఉంది. ఎంజీఆర్ బ్రతికున్నప్పుడు పద్మ అవార్డు రాలేదు, సీనియర్ ఎన్టీఆర్ కి కూడా రాలేదు, మరణానంతరంగా అయిన పద్మ అవార్డు అమ్మకు ఇవ్వాలి. అని నరేష్ కోరారు.

## హైదరాబాద్‌లో భారీ ఐటీ పార్క్



(మొదటిపేజీ తరువాయి)

సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్ లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సింగపూర్ లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ ఈ నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ తరపున ఇండియా ట్రస్ట్ మేనేజ్ మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు.

క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.. క్యాపిటల్ ల్యాండ్ నిర్ణయాన్ని స్వాగతించారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలను ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా గౌరీ శంకర్ నాగభూషణం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో అంతర్జాతీయ టెక్ పార్క్ (ఐటీపీహెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.

## స్వాతి విడాకులు?

### టాలీవుడ్‌లో మరో బ్రేకప్ స్టోరీ.. నెట్టింట చర్చ



టాలీవుడ్ లో మరో బ్రేకప్ స్టోరీపై చర్చ జరుగుతోంది. అందాల ముద్దుగుమ్మ, తెలుగు కలర్స్ స్వాతి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన పనిలేదు. స్మాల్ స్క్రీన్ నుంచి బిగ్ స్క్రీన్ పై హీరోయిన్ గా తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన నటనతో కేవలం తెలుగు ప్రేక్షకుల కాదు.. తమిళంలో కూడా పలు బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి మెప్పించింది. స్వాతి 2018లో తన ప్రియుడు వికాస్ వాసును ప్రేమించి పెళ్లి చేసుకొంది. మ్యారేజ్ తర్వాత సినిమాలకు దూరంగా ఉంది. అయితే స్వాతి గురించి ఓ వార్త సామాజిక వర్గాల్లో నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా స్వాతి కూడా తన సోషల్ మీడియా అకౌంట్స్ లో తన భర్తతో ఉన్న ఫోటోలను అన్నింటినీ డిలీట్ చేయడంతో ఈ వాదనలకు బలం చేకూర్చినట్లైయింది. గతంలో సమంత, నాగ చైతన్య, నిహారిక, చైతన్య జొన్నలగడ్డ కూడా ఇదే విధంగా విడాకులకు ముందు ఇలాగే డైవోర్స్ కు ముందు ఇలాగే తమ జీవిత భాగస్వాములకు సంబంధించిన ఫోటోలను డిలీట్ చేసిన సంగతి తెలిసిందే . గతంలో స్వాతి తన ఆర్కైవ్ లో తన భర్తతో కలిసి ఉన్న ఫోటోలను దాచిపెట్టుకుట్టున్నట్టు వివరణ ఇచ్చింది. కానీ ఇపుడు మాత్రం సీరియస్ గా చర్చ జరుగుతోంది. అధికారికంగా ఎవరో ఒకరు స్పందిస్తే గానీ విషయం ఖరారుకాదు.

# ఢిల్లీ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్

## కీలక బాధ్యతలు అప్పగించిన రాహుల్

### 40 మందితో ఢిల్లీ స్టార్ క్యాంపెయినర్ జాబితా విడుదల.. ఢిల్లీ ఓటర్లలో 40 శాతం తెలుగు ప్రజలే

**హైదరాబాద్, మహా :** ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ హైకమాండ్ బిగ్ టాస్క్ అప్పగించింది. దావోస్ టూర్ నుంచి వస్తూనే రేవంత్ ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలోకి దిగనున్నారు. ఢిల్లీలో ప్రచారం కోసం రేవంత్ ను కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ గా ఎంపిక చేసింది. మొత్తం 40 మందితో ఆదివారం జాబితా విడుదల చేసింది. తాజాగా ఢిల్లీ ఎన్నికలకు సంబంధించిన రెండు కీలక హామీలను పీసీసీ చీఫ్ తో కలిసి రేవంత్ ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో, గ్యారంటీల ప్రచార బాధ్యతలను రేవంత్ కు అప్పగించారు. ఢిల్లీ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఆప్ తో పొత్తు లేకపోయినా అక్కడ గెలుపు పైన నమ్మకం పెట్టుకుంది. ఆప్ పైన ప్రజా వ్యతిరేకత ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక, బీజేపీ సైతం తమ వంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే మూడు ప్రధాన పార్టీలు ఓటర్లకు తమ హామీలు గుప్పించారు. మేనిఫెస్టోలు ప్రకటించాయి. కాగా, కాంగ్రెస్ అయిదు ప్రధాన గ్యారంటీలనే ఎన్నికల ప్రచార అస్త్రాలుగా మార్చుకుంది. తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ ఢిల్లీ పీసీసీ చీఫ్ తో కలిసి తాము అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్ సిలిండ ర్ ఇస్తామని, పార్టీ అధికారంలో



కి వస్తే అమలు చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

తెలంగాణలో ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేస్తున్నామని రేవంత్ చెప్పుకొచ్చారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరిని ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఏపీ తెలంగాణకు చెందిన పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి నియమిస్తోంది. తాజాగా పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సోనియా, రాహుల్, ఖర్గే, ప్రియాంకతో సహా మొత్తం 40 మంది వరకు ఉన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలోనూ రేవంత్ ను స్టార్ క్యాంపెయినర్ గా కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించింది. ఇక, ఇప్పుడు ఢిల్లీలో గ్యారంటీల గురించి ప్రచారం చేయటంతో పాటుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని రాహుల్ నిర్దేశించారు. దీంతో, ఇప్పుడు ఢిల్లీ వేదికగా రేవంత్ పార్టీ కోసం ప్రచారం చేయనున్నారు. దావోస్ నుంచి రాగానే ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ బిజీ కానున్నారు.

# కిషన్ రెడ్డికి హైకమాండ్ క్లాస్

**హైదరాబాద్, మహా:** కమలం పార్టీలో నయా సంచలనం. కీలకనేతలకు హైకమాండ్ నుండి ఆదివారం ఒక్కసారిగా వచ్చిన ఫోన్లు కలకలం రేపాయి. బిజెపి అధ్యక్షుడి రేసులో ఈటల ఉన్నారని, ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉండాల్సిన అవసరం లేదంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షపదవిపై మనసులో మాట బయటపెట్టిన కేంద్రమంత్రి, ప్రస్తుత అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై అధిష్టానం ఓ రేంజిలో ఫైర్ అయినట్లు తెలిసింది. మునుపెన్నడూ లేని రీతిలో అధిష్టానం ఆగ్రహం ప్రదర్శించినట్లు తెలిసింది. మీరెందుకు వివాదాలకు కారణం.. అవుతున్నారు? ఆ విషయంపై మాట్లాడొద్దని చెప్పాం కదా అంటూ ఓ జాతీయ నేత తీవ్రస్థాయిలో ఆగ్రహం ప్రదర్శించినట్లు తెలిసింది. అధిష్టానం ప్రకటించేవరకు, నిర్ణయం తీసుకునేవరకు ఎవరూ దీనిపై మాట్లాడొద్దంటూ ఆల్టిమేటం జారీచేసినట్లు తెలిసింది. కిషన్ రెడ్డి అంటే జాతీయస్థాయిలో అత్యంత పలుకుబడి కలిగిన నేత. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు ఆర్ ఎస్ ఎస్ పరివారానికి కూడా అత్యంత ఇష్టుడు. అలాంటి నేతపైనే అధిష్టానం ఓ రేంజిలో ఆగ్రహం ప్రదర్శించిదంటే తెరవెనుక రాజకీయ తీవ్రత స్పష్టమవుతోంది. ఒక్క కిషన్ రెడ్డికే కాకుండా రాష్ట్ర పార్టీలో ముఖ్యనేతలు, రేసులో ఉన్ననేతలందరికీ పార్టీ హైకమాండ్



నుండి ఫోన్ లు వెళ్ళినట్లు తెలిసింది. రాష్ట్ర అధ్యక్ష పదవి ఖరారు అంశం హైకమాండ్ నిర్ణయమని, ఎవరూ దీనిపై స్పందించవద్దని సూచించినట్లు తెలిసింది. మేం చెప్పిందే ఫైనల్. ఎవరూ దీనిపై మాట్లాడవద్దని, పార్టీ క్రమశిక్షణ కట్టుదాటొద్దని చెప్పినట్లు తెలిసింది. వరుస ఫోన్లతో హైకమాండ్ రాష్ట్ర నేతలకు షాక్ సండేగా మార్చింది.

### రేసులో కీలకనేతలు

రాష్ట్ర అధ్యక్షపదవి రేసులో ఈటల రాజేందర్ ఉన్నారని స్వయంగా ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చెప్పారు. ఇంకా నిజామాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, మెదక్ ఎంపీ రఘునందన్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు తదితరులు రేసులో ఉన్నట్లు వినబడుతోంది. హైకమాండ్ ఎవరికి మొగ్గుచూపుతుందో, ఏ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటుదో ఈ వారం, పదిరోజుల్లో తేలిపోయే అవకాశాలున్నాయి. పార్టీవర్గాల్లో ఈటల రాజేందర్ కే ఖరారు అన్నట్లు ప్రచారం జరుగుతుండగా, బిజెపిలో అసలేం జరుగుతుందో చివరిదాకా చెప్పలేని పరిస్థితులు నెలకొంటాయని ఆ పార్టీనేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఈనెల 25వ తేదీలోగా 25 జిల్లాల అధ్యక్షులను ఫైనల్ చేయనున్న హైకమాండ్, ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించనున్నట్లు సమాచారం.



ఏఎన్ఎన్ తెలుగు న్యూస్ ఛానల్, మహా పత్రిక డైరీ 2025ని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు ఆదివారం అందజేసిన బ్యూరో చీఫ్ గడ్డం కృష్ణమూర్తి

# నేడే ట్రంప్ ప్రమాణస్వీకారం

## అట్టహాసంగా ఏర్పాట్లు.. అమెరికా 47వ అధ్యక్షుడికి అదిరే స్వాగతం

### మధ్యాహ్నం 12.05 గంటలకు అధికారికంగా ప్రమాణస్వీకారం

**మహా:** ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఘట్టం మరికొద్ది గంటల్లోనే ఆవిష్కృతం కానుంది. అమెరికా 47వ అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ సోమవారం మధ్యాహ్నం 12.05 గంటలకు అధికారికంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ చారిత్రక ఘట్టంలో పాల్గొనేందుకు క్యాపిటల్ హిల్‌లోని రొటుండా ఇండోర్ ఆవరణకు ప్రపంచ దేశాధినేతలు, ముఖ్య అతిథులు, టెక్ జెయింట్స్ చేరుకుంటున్నారు. ట్రంప్, ఆయన సతీమణి మెలానియా, కుమారుడు బారన్ ఆదివారం ఉదయం డల్లాస్ అంతర్జాతీయ వేదకతో చేరుకోవడంతో ఉత్సవం సంబరం ఒక్కసారిగా ఊపందుకుంది.

**40 ఏళ్ల తర్వాత వేదిక మార్పు**

సహజంగా అమెరికా అధ్యక్షుడు ప్రమాణ స్వీకారానికి సహజం క్యాపిటల్ భవనం పశ్చిమ భాగంలోని నేషనల్ మాల్, జాతీయ చిహ్నాల ఎదుట వేలాది మంది సమక్షంలో ప్రమాణస్వీకారం జరపడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో క్యాపిటల్ భవనం లోపల ఉండే రొటుండా సముదాయంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గతంలో రోనాల్డ్ రీగన్ చలి కారణంగా రొటుండాలో ప్రమాణస్వీకారం చేశారు. 40 ఏళ్ల తర్వాత ట్రంప్ ఇదే వేదకను చివరి నిమషంలో ఎం



చుకున్నారు. ట్రంప్ ప్రకటనకు ముందే 2,20,000 టిక్కెట్లు పంచారు. అయితే కేపిటల్ రొటుండాలో 600 మందికి మాత్రమే వసతికి అవకాశం ఉంది. అయితే కెపిటల్ వన్ స్పోర్ట్ ఎరీనా నుంచి లైఫ్ వీడ్‌ను తన మద్దతుదారులు తిలకించవచ్చని ట్రంప్ తెలిపారు. ఇక్కడ నుంచి ట్రంప్ ప్రమాణస్వీకార వేడుకను 20,000 మంది వరకూ వీక్షించే అవకాశం ఉంటుంది. వీక్షకులందరికీ అందరికీ ఇది అత్యద్భుతమైన అనూభూతినిస్తుందని ట్రంప్ తెలిపారు.

**అతిథులుగా హేమాహేమీలు**

ట్రంప్ ప్రమాణస్వీకారానికి హేమాహేమీల్లాంటి అతిథులు హాజరవుతున్నారు. టెక్ జెయిట్స్ బిలియనీర్ ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకెర్‌బర్గ్, చైనా సోషల్ మీడియా జెయింట్ టిక్‌టాక్ హెడ్ షౌ చ్యూ, భారత్ నుంచి రిలయెన్స్ గ్రూప్ అధినేత ముఖేష్ అంబానీ, ఆయన సతీమణి హాజరవుతున్నారు. అమెరికా అధ్యక్షుడి బాధ్యతల నుంచి తప్పుకుంటున్న జో బైడెన్ సైతం ట్రంప్ ప్రమాణస్వీకారానికి హాజరవుతున్నారు. 2020లో అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ ఎన్నికయినప్పుడు ఆయన ప్రమాణస్వీకారానికి ట్రంప్ దూరంగా ఉండిపోయారు. కాగా, అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, జార్జి డబ్లూ బుష్, బరాక్ ఒబామా సైతం ట్రంప్ ప్రమాణస్వీకారాని హాజరుకానున్నారు. వీరితో పాటు ట్రంప్ చేతిలో అధ్యక్షుడి బరిలో గట్టి పోటీ ఇచ్చి ఓటమిపాలైన కమలా హ్యారిస్ సైతం హాజరువుతున్నారు. ఇటాలియన్ ప్రధాన మంత్రి మెలోని, హంగేరీకి చెందిన విక్టర్ ఓర్బాన్, అర్జింటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్, భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ హాజరుకానున్నారు.

### సైఫ్ అలీఖాన్‌పై దాడి..

**మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఏమన్నారు..?!**

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటనతో మహారాష్ట్ర సర్కార్‌పై విపక్షాలు తీవ్రంగా మండి పడుతున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించాయి. కానీ, దీనిపై డిప్యూటీ సీఎం అజిత్ పవార్ స్పందిస్తూ.. సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తికి అదొక సెలబ్రిటీ ఇల్లన్న సంగతి తెలియదన్నారు. 'ముంబైలో శాంతిభద్రల విషయమై ప్రభుత్వంపై బురద చల్లేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. వాస్తవంగా సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటనలో నిందితుడికి అది ఓ సెలబ్రిటీ ఇల్లన్న సంగతి తెలియదు. బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చి కోల్‌కతాలో నివాసం ఉంటున్నారు. తర్వాత కుటుంబంతోపాటు ముంబైకి మకాం మార్చాడు. కేవలం దొంగతనం కోసమే సైఫ్ ఇంట్లోకి ఆయన వచ్చాడు. అంతే కానీ నిందితుడికి అసలు సంగతి తెలియదు' అని అజిత్ పవార్ వ్యాఖ్యానించారు. బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంట్లో ఈ నెల 16 తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ ఘటన జరిగింది. ఆయన, ఆయన కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా దుండగుడు సైఫ్ చిన్న కొడుకు జేహ్ గదిలోకి వెళ్లాడు. అతడ్ని చూసిన జేహ్ కేర్ టేకర్ కేకలేయడంతో అక్కడికి చేరుకున్న సైఫ్‌కు, ఆగంతకుడికి మధ్య పెనుగులాట జరిగింది.

# ఇళ్లను కూల్చడం ఆపకపోతే ఖబడ్దార్

## ఎంపీ ఈటల స్ట్రాంగ్ వార్నింగ్

**హైదరాబాద్, మహా:** గత పాలకులు 1998 సంవత్సరంలో అరుంధతినగర్‌లో కుటుంబ నియంత్రన చేసుకున్న వారికి అప్పటి ప్రభుత్వం పట్టాలను ఇస్తే వాటిని కూల్చడం ఏమిటని మల్కాజిగిరి ఎంపీ ఈట ల రాజేందర్ రెవెన్యూ అధికారుల తీరుపై మండి పడ్డారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతినగర్‌లో పర్యటించారు. ఇటీవల రెవెన్యూ అధికారులు అరుంధతినగర్‌లో కూలగొట్టిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచే కూలగొట్టడమే అజేండాగా పెట్టుకుందని అరోపించారు. జవహర్‌నగర్‌లో పేదకుటుంబాలే నివాసం ఉంటున్నాయని ఇక్కడ కూల్చిన రేకుల షెడ్లకు రూ.50 వేలు, స్లాబ్‌లకు రూ,2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెద్దవాళ్లు కోట్లాది విలువైన భూములను కొల్లగొడుతుంటే పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం జవహర్‌నగర్‌లోని పేదలపై మాత్రం తమ ప్రతాపాన్ని చూపుతున్నారని విమర్శించారు. రెవెన్యూ అధికారులపై మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికైనా



పేదల జోలికి రాకుండా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షులు విక్రంరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, కార్పొరేటర్ పానుగంటి బాబు, నాయకులు రంగుల శంకర్, జవహర్‌నగర్ పార్టీ అధ్యక్షులు కమల్, సంతోష్, సందీప్, యాదగిరి, అరుంధతి వాసులు పాల్గొన్నారు.

# రష్యా ఆర్మీలో చేరి

## మరణించిన కేరళ వ్యక్తి.. ముగ్గురు అరెస్ట్

**తిరువనంతపురం:** కేరళకు చెందిన వ్యక్తి రష్యా ఆర్మీలో చేరాడు. ఉక్రెయిన్ యుద్ధంలో అతడు మరణించాడు. ఈ నేపథ్యంలో అతడి మరణానికి సంబంధించి ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. 32 ఏళ్ల బినిల్, 27 ఏళ్ల జైన్ ఐటిఐ మెకానికల్ డిప్లొమా చదివారు. బంధువులైన వారిద్దరూ ఎలక్ట్రీషియన్, ప్లంబర్లుగా పని చేసేందుకు గత ఏడాది ఏప్రిల్ 4న రష్యా వెళ్లారు. అయితే వారి పాస్‌పోర్ట్‌లను రష్యా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత రష్యన్ మిలిటరీ సపోర్ట్ సర్వీస్‌లో భాగంగా ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్న ప్రాంతానికి వారిని పంపారు. జనవరి 13న వార్‌లో బినిల్ మరణించగా, జైన్ తీవ్రంగా గాయపడ్డాడు. మాస్కోలోని ఆసుపత్రిలో అతడు చికిత్స పొందుతున్నాడు. కాగా, అధిక జీతం ఇచ్చే ఉద్యోగాల పేరుతో బినిల్, జైన్‌ను కొందరు ఏజెంట్లు అక్రమంగా రష్యా పంపినట్లు మృతుడి భార్య, గాయపడిన వ్యక్తి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో త్రిసూర్‌కు చెందిన సందీప్ థామస్, సుమేష్ ఆంటోనీ, సిబీలను



పోలీసులు విచారించారు. బినిల్, జైన్ రష్యాకు వెళ్లడం వెనుక వారి ప్రమేయం ఉందని తేల్చారు. ఆ ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఇమిగ్రేషన్ చట్టం, మానవ అక్రమ రవాణా, మోసం కింద వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో

# 719 మంది అభ్యర్థులు

## కేజ్రీవాల్ స్థానంలో అత్యధికంగా పోటీ


**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆప్ అధిపతి, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పోటీ చేస్తున్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉప సంహరణ గడువు తర్వాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. స్క్రూటినీ తర్వాత 477 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా, ఇద్దరు ఢిల్లీ మాజీ సీఎంల కుమారులైన బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడుతున్నారు. అయితే ఈ స్థానం నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీలో



ఉన్నారు. గరిష్టంగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు.మరోవైపు పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా 5 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఒకే దశలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

# 'భారత రాజ్యంతో పోరాటం'.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేసు నమోదు


**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై (Rahul Gandhi) మరో కేసు నమోదైంది. 'భారత రాజ్యంతో పోరాటం' అని ఆయన వ్యాఖ్యానించడంపై అస్సాం రాజధాని గౌహతికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రాహుల్ గాంధీ రేకిస్తున్నారని ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. జనవరి 15న ఢిల్లీలోని కోట్లా రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. మేం ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తోపాటు భారత రాజ్యంతో పోరాడుతున్నాం' అని అన్నారు. కాగా, రాహుల్ గాంధీ అన్న ఈ వ్యాఖ్యలపై పెద్ద దుమారం చెలరేగింది. అస్సాం రాజధాని గౌహతికి చెందిన మోంజిత్ చెటియా దీనిపై ఫిర్యాదు చేశాడు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రేకెత్తిస్తున్నారని ఆరోపించాడు. శాంతి భద్రతలు, జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో గౌహతిలోని పాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీపై కేసు నమోదైంది. దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలకు ఆయన పాల్పడినట్లు అందులో ఆరోపించారు. రాహుల్ గాంధీపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.



## సైఫ్ అలీఖాన్‌పై దాడి నిందితుడికి

# ఐదు రోజుల పోలీస్ కస్టడీ

ప్రముఖ బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు మహ్మద్ షారిఫుల్ ఇస్లాం షేహ్జాద్‌కు బంద్రా హాలీడే కోర్టు ఆదివారం ఐదు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా దేశంలోకి చొరబడిన మహ్మద్ షారిఫుల్ ఇస్లాం షేహ్జాద్.. సైఫ్ అలీఖాన్‌పై దాడి చేశాడని పోలీసులు ధృవీకరించారు. దొంగతనం చేసేందుకు సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి నిందితుడు చొరబడిన సంగతి తెలిసిందే. ఈ కేసు పరిష్కారం కోసం పోలీసులు పలు దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేశారు. నిందితుడిపై భారతీయ న్యాయ్ సంహిత (బీఎన్ఎస్)లోని 311, 312, 331(4), 331 (6), 331 (7) సెక్షన్ల కింద నిందితుడిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్‌పై దాడికి దిగిన నిందితుడు తన సొంతూరికి పారిపోయేందుకు ప్రయత్నించాడని పోలీసులు ఆరోపించారు. అయితే ఠాణెలోని హీరానందానీ ఎస్టేట్‌లో ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు బంగ్లాదేశ్‌లోని ఝూలోకటి జిల్లా వాసి అని పోలీసులు చెప్పారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటన విషయమై స్టాఫ్ నర్సు అలేయమ్మ ఫిలిప్ (56) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం సైఫ్ అలీఖాన్ ఆరోగ్యం మెరుగైందని, ఐసీయూ నుంచి నార్మల్ రూమ్‌కు మార్చారని లీలావతి హాస్పిటల్ వెల్లడించింది.



మహా పత్రిక





MAHAA SAHITHYAM

సాహిత్యం

# విడుదల

అంతెత్తు ఉప్పెనై
నీ మీదికొక నిరసన విరుచుకుపడుతుంది
కళ్ళు చేతులూ
అవయవాలన్నీ నీవి నీకే కాకుండా పోతున్నా
యని
ఆగ్రహశంఖం ఊదుతూ నిటారుగా నిల్చున్న
నీ పేరు మీద ఇంత కన్నీటిమట్టి ఎత్తి పోస్తుంది


తునా తునకలుగా
నీ అస్తిత్వాన్నీ..
నీ ఆత్మ గౌరవాన్ని కుప్పలుగా పోసిన
కళ్ల నిండా
ఏ ఆగ్రహ జ్వాలా పురుడు పోసుకోదు
సరికదా
ఎండిపోయిన దేహాలు తమని తాము
ఇంటి కిటికీలకి
పరదాలుగా కుట్టేసుకుంటాయని వాళ్ళు
అనుకుంటారు


డొక్క ఎండిపోయిన చూపులు ఇంత మనిషి
తనాన్ని
పచ్చగా చూడకపోమా అని వీధి మలుపుల్లో
జెండా కర్రలు ఎదురుచూస్తుంటే
నువు ఎర్రటి సూర్యుడై ఉదయిస్తావ్

ప్రశ్నలు సమాధుల్లోంచి
కూడా మొలకెత్తుకొస్తాయనీ
వాళ్ళు భూమిని కూడా బంధిద్దాం అనుకుం
టారు

ఇప్పుడు నీనొక నిజం చెప్పాలి
పిడికిలి నిండా బంధీ అయిన ప్రశ్నలకి
అంతం ఉండదు
నువు ప్రశ్నల తూటాలు పేల్చే తుపాకివి
నీ ముందు నిల్చునే ధైర్యం కోసం వాళ్ళ
వెతుకులాట

...మెర్సీ మార్గరెట్, 9052809952





# ఆపేక్ష

బావి ఎండిపోదు
నీ ప్రవాహం ఆగిపోదు
మనం మేఘాలుగా ఉండి
మన ఆశలన్నీ
వాన చినుకులైన్నంత కాలం

- ఫౌజీ ఎల్ అసమర్ అరబ్బీ కవిత

తెలుగు అనువాదం :
ముకుంద రామారావు, 9908347273

# దారికి మొదలు




ప్రతి రోజునీ పుస్తకంలా చదివాడు అతను
రాత్రి అతని ఆగ్రహంలో ప్రపంచాన్ని
లాంతరులా చూసాడు
దిగంతం స్నేహితుడిలా అతనిని
సమీపించడం చూసాడు
కాల్పులూ కవిత్వ రూపాల్లో
ఆదేశాల్ని చదివాడు అతను

-ఆదోనిస్ (సిరియా)

తెలుగు అనువాదం :
ముకుంద రామారావు, 9908347273

# సముద్రం



అడవి మధ్యలో
హాయిగా నిద్రపోతున్న
మడుగంటే నాకు అసూయ లేదు
నేను సముద్రాన్ని
తుఫాన్లకి భయపడను
నిత్యం సంక్షోభమే నా కల
అలలూ తుఫానులూ
నాకు లేకపోతే
నేను సముద్రాన్ని ఎంతమాత్రమూ
కాలేక మడుగునయి పొతాను
కంపుకొడుతూ

- షఫీ కద్కాని (ఇరాన్)

తెలుగు అనువాదం :
ముకుంద రామారావు,
9908347273



# నాలుగు మాటలు

మాట్లాడటం ప్రమాదమేమీ
కాదులే
ప్రేయసితోనూ, నీ మిత్రుడితోనూ
సాయంకాలాలు అట్లా కాసేపు
చాయ్ తాగుతూ కొన్ని ముచ్చట్లు
చెప్పటం ప్రమాదమేమీ కాదు...

అయితే...
కొన్ని మాటలే నువ్వు
మాట్లాడగలుగుతావు
దేశం గురించీ, పౌరులగురించీ
మాట్లాడకూడదు
మతం గురించీ, దేవుని గురించీ
మాట్లాడొద్దు
మిత్రుడితో నీకిష్టమైన
మాంసం గురించీ
ప్రేయసితో నీకు నచ్చే సినిమా
గురించి కూడా
మాట్లాడవద్దు

ఎక్కడో నీ భోజనంలో మతమో,
నువ్వు చూసే సినిమాలో కులమో
చొరబడతాయి
జాగ్రత్త...

నువ్వు దేవుని గురించో, ఈ దేశపు
చరిత్ర గురించో మాట్లాడవద్దు
దేవుణ్ణి చరిత్రతో కలిపి నిన్ను ఈ
దేశానికి పరాయిని చేయవచ్చు
మిత్రుడైనా, నీ మిత్రురాలైనా
అప్పటికప్పుడు ముసుగులు తీసి
నిన్ను దేశద్రోహిని చేయవచ్చు

పోనీ ఇదంతా వద్దులే... అట్లా
జీవితం గురించి
మాట్లాడొచ్చంటావా
వద్దు మిత్రమా వద్దు...
నీ ఊహలు, నీ కలలు కూడా దేశ
ద్రోహం అవ్వొచ్చు


పోనీ ఇవి కూడా వద్దు
అక్కడ తిరుగుతాయే నాలుగు
ఈగలు
వాటి గురించీ, రోడ్డుపైకే వస్తోన్న
డ్రైనేజీ వాటర్ గురించీ!?
అయ్యో! అది ఇంకా ప్రమాదం
ఇవి నచ్చకపోతే పో మీ దేశానికి
అంటారేమో
నీది ఏదేశమో వాళ్ళు నిర్ణయించే
సే ఉంటారు...

నా మిత్రుడూ, నా ప్రేయసీ కదా
వాళ్ళతో మాట్లాడలేనా....
అనుకుంటావు నువ్వు

అయితే అమాయకుడా
చాయ్ వాలాని, అక్కడ చుట్టూ
ఉన్న జనాన్ని చూడు
నీ మాటలని వాళ్ళూ వింటారు
నీ సుర్మా కళ్ళని అనుమానంగా
చూస్తూ
నీతో ఉన్న అమ్మాయి నుదుటి
బొట్టుని గమనిస్తూ
నీ మిత్రుడి చేతికి కట్టిన తోరాలను
చూస్తూ ఉంటారు వాళ్ళు

అందుకే....
నాలుగు మాటలు మాట్లాడటం
ప్రమాదమేమీ కాదుగానీ
నాలుగు మాటలతోనే నువ్వు దేశ
ద్రోహివి ఐపొగలవ్
పుట్టుకతోనే అనుమానితుడివి
జాగ్రత్త మిత్రుడా జాగ్రత్త...

- సూఫీ నరేష్ నల్లమల,
9573609460





## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999


# దుఃఖరాగం!



ఇప్పుడు
నా దుఃఖానికో రాగం కావాలి !
కంపోజ్ చేయగలవా వేదాంతి ?

ఇప్పటిదాకా
నీ గాత్రంలో
నీ గానంలో
నీ గీతంలో
నీ సంగీతంలో
వొలకని పలకని
నా ధుఃఖ రాగం కావాలి !

అవమానాలు చేసి
అబండాలు వేసి
అవాస్తవాలు చెప్పి
కట్టుకతలల్లి
నా మీద నువ్వొక ఫోభియాను
సృష్టించి
నీదొక పురాతనమని
సనాతనమని
ఒక సమానత్వ మానవత్వాన్ని
సమాధి చేస్తున్నవ్

ఊహల తోనే వాస్తవాన్ని
సమస్తాన్ని సృజించొచ్చు !
నువ్వు
వాస్తవాన్నే కల చేసి
కల్లోలం సృష్టిస్తున్నవ్ !

ప్రేమామృతాన్ని
తాపించిన మతాన్ని
ఒక్క అసహనపు విషపు చుక్కతోని
కలుషితం చేస్తున్నవ్

అసలు
నాది ఈ దేశమే కాదంటావు !
మరి నీదే ఎట్లయితదో చెప్పు ?
తీవ్రవాదినంటావు
మరి నువ్వు చేస్తున్న అరాచకం
చెప్పు?

నువ్వు సృష్టించిన బానిసత్వపు ఊబి
నుంచి
వేల సంవత్సరాల క్రితమే
ధిక్కారంతో బయటపడ్డ మానవత్వం
నేను !

అవును ఇస్లామే ...
శతబ్దాల బానిసత్వాన్ని కూకటి
వేళ్లతో పెకిలించిన
వెలుగు చైతన్యం !
అవును ముస్లింనే ...
మానవత్వానికి బాటలు వేసిన
అలయ్ బలయ్ నే !

కాలరాస్తే కరిగిపోయే మంచు కాదు
ఇస్లాం
ఎడారిలో వికసించి విస్తరించిన
అగ్నిపూవు !

నీకు నుదుటిమీద బొట్టున్నట్టు
నాకూ నుదుటి మీద
నేలగంధపు నిషాని వుంది

ఎవడికిరా నువ్వు చెప్పేది
మాతృభూమి గురించి ?
అది మా అమ్మ గర్భం రా !
మా తొలి కాబా రా !



- అన్వర్,
9866089066

# మల్లన్న జాతర ప్రారంభం

## తొలి రోజునే పోటెత్తిన భక్తజనం



**సిద్ధిపేట, మహా:** సిద్ధిపేట జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి జాతర వైభవంగా ప్రారంభమైంది. సంక్రాంతి తర్వాత వచ్చిన తొలి ఆదివారం జాతర ప్రారంభమవుతుంది. తొలివారం కావడంతో తమ కొంగుబంగారమైన కోర మీసాల మల్లన్నను దర్శించుకుంటున్నారు. రెండున్నర నెలలపాటు కొనసాగనున్న ఈ జాతర.. ఉగాదికి వచ్చే ఆదివారంతో ముగియనుంది. బ్రహ్మోత్సవాల్లో పట్నం వారం, లష్కర్ వారం, మహా శివరాత్రి రోజున నిర్వహించే పెద్ద పట్నం, అగ్నిగుండాలు ప్రముఖ కార్యక్రమాలు, ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి ఆదివారం బోనాలుఆలయంలో ప్రతి ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు బోనాలతో ఆలయానికి వెళ్లి స్వామి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పిస్తారు. పట్నం వేసి కల్యాణం జరిపించి మొక్కులు తీర్చుకుంటారు. పట్నం వారంతో ఉత్సవాలు ప్రారంభమై 12 ఆదివారాలు కొనసాగుతాయి. 12 ఆదివారాలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. భక్తులకు విశిష్ట దర్శనం, శ్రీఘ్రదర్శనం, ధర్మ దర్శనం కల్పించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. పట్నం వారానికి ఆదివారం అధిక సంఖ్యలో హైదరాబాద్ భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. హైదరాబాద్‌కు చెందిన భక్తులు మల్లన్న పేరిట సట్టీ దీక్షలను 41 రోజుల చేపట్టి, పట్నం వారం స్వామిని దర్శించుకున్న అనంతరం, దీక్షను విరమిస్తారు. పట్నం వేసి గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పిస్తారు. ఈ నెల 20న స్వామి వారి కల్యాణ వేదిక వద్ద పెద్ద పట్నం, అగ్నిగుండాల కార్యక్రమాన్ని హైదరాబాద్ ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో ఆలయ వర్గాల పర్యవేక్షణలో నిర్వహిస్తారు.

# ప్రణాళిక బద్ధంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం

## రాష్ట్ర అభివృద్ధి కోసం విద్యుత్ శాఖ అత్యంత కీలకం.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## 112 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత



**ఖమ్మం, జనవరి 19:** రాష్ట్రంలో ప్రజలకు ఒక ప్రణాళికబద్ధంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాడు తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ట్రాన్స్ కో సంస్థలలో కొత్తగా ఎంపికైన 112 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమం ఖమ్మంలో ఘనంగా జరిగింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 92 మంది జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు ట్రాన్స్ కోలో మరో 20 మందికి నియామక పత్రాలు అందజేశారు. పదేండ్లుగా రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత కలల్ని నిజం చేయడంలో విఫలమైన ప్రభుత్వాలను ఉద్దేశించి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నియామక ప్రక్రియలో వేగం పెంచామని డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు. ప్రతి నెలా ఉద్యోగ నియామక ఉత్సవం నిర్వహించడం వలన యువతలో ఆశలు పెరిగాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విద్యుత్ శాఖ అత్యంత కీలకమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పీక్ డిమాండ్ సమయంలో కూడా నిరంతర కరెంట్ సరఫరా చేస్తామని స్పష్టంచేశారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగంలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని, 203435 నాటికి 32 వేల మెగావాట్ల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 28 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రైతుల కష్టాలను తీరుస్తూ వ్యవసాయ రంగానికి మరింత బలాన్ని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతుల రుణ మాఫీపై దృష్టి సారించి 22,000 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, మిగిలిన రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వైద్య సేవలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. యువత కోసం 5 వేల కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని, విద్య ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తెస్తామని పేర్కొన్నారు. విద్యుత్ శాఖలో ప్రతి ఉద్యోగి తమ జీవితాన్ని రాష్ట్ర అభివృద్ధికి అంకితం చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. విద్యుత్ శాఖ అందించిన నాణ్యమైన సేవలే రాష్ట్ర ప్రగతికి పునాది అని ఆయన స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గుణపాఠం చెప్పండి





## లింగాల కమల్ రాజు

**పాలేరు, జనవరి 19: మహా:** కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు విమర్శించారు. ఆదివారం బిఆర్ఎస్ ముదిగొండ మండల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నరు. సందర్భంగా వారు మాట్లాడుతూ "కాంగ్రెస్ ఎన్నికల ముందు అందరికీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కొందరికే పథకాలను పరిమితం చేస్తోంది. ఇది ప్రజా వ్యతిరేక ధోరణి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయాన్ని సాదించాలి," అని పిలుపునిచ్చారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ, "కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల్ని నిలిపివేస్తూ, రైతులు, పేదల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ పై ప్రతి కార్యకర్త పోరాటం చేయాలి," అని చెప్పారు. పమ్మి గ్రామంలో జరిగిన ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామస్థాయిలో అభివృద్ధి, పార్టీ బలపరిచే మార్గాలపై చర్చించారు. స్థానిక నాయకులు ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున ముందుకు రావాలని ఆకాంక్షించారు. పమ్మి గ్రామ అధ్యక్షులు తాటికొండ ఉపేందర్ కుమారుని అన్నప్రసన్న వేడుకలో నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల కార్యదర్శి గడ్డం వెంకట్, బిఆర్ఎస్ నాయకులు బంక మల్లయ్య, కోయ రమేష్, పచ్చ సీతారామయ్య, పాము సిల్వరాజు తదితరులు పాల్గొన్నారు. "రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని ఎండగడుతూ ప్రజల సంక్షేమం కోసం మద్దతు కల్పించాలి," అని నేతలు పిలుపునిచ్చారు.

# ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందు విందులో పాల్గొన్న ముఖేశ్ అంబానీ దంపతులు



**మహా:** డోనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముందు అక్కడ విందును ఏర్పాటు చేశారు. దీనికి రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేశ్ అంబానీ, నీతా అంబానీ దంపతులు హాజరయ్యారు. ఈ ప్రత్యేక వేడుకకు ప్రపంచంలోని వివిధ పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రముఖులు, అలాగే ట్రంప్ మంత్రివర్గంలోని నామినేటెడ్ సభ్యులు పాల్గొన్నారు. ఎం3ఎం డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పంకజ్ బన్సాల్, ట్రిబెకా డెవలపర్స్ ఫౌండర్ కల్పేష్ మెహతా వంటి ఇతర భారత పారిశ్రామికవేత్తలు కూడా ఈ విందుకు హాజరయ్యారు. భారత్‌లో ట్రంప్ టవర్స్ ఏర్పాటులో కీలక భాగస్వామిగా ఉన్న కల్పేష్ మెహతా ఇన్‌స్ట్రామ్‌లో ఫొటోలు షేర్ చేశారు. అందులో ట్రంప్, ముకేశ్ అంబానీ, నీతా అంబానీలతో కలిసి దిగిన ఫొటోలు చూడవచ్చు. ముఖేష్ అంబానీ బ్లాక్ కలర్ సూట్ ధరించగా.. నీతా అంబానీ పొడవాటి ఓవర్ కోట్‌లో పట్టుచీరలో కనిపించారు.

# అభివృద్ధికి అడ్డుపడటం రాజకీయ విజ్ఞత అనిపించుకోదు

## ప్రజలకు మంచి పనులు చేయకుండా అడ్డుపడటం రాజకీయ నాయకుడి లక్షణం కాదు

ప్రజల గుండె చప్పుడు విని ప్రజా బడ్జెట్ పెట్టాం.. రాష్ట్ర పురోభివృద్ధి కోసం 18 గంటలు కష్టపడుతున్నాం

10 ఏళ్లలో రైతు రుణమాఫీని అమలు చేయని గత బిఆర్ఎస్ ప్రభుత్వం

ఏడాదిలోనే రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి చూపించాం

ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం

పత్రం లీకేజీ కాకుండా పకడ్బందీగా ఉద్యోగ నియామకాలు

తొలి ఏడాదిలోనే 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం, జనవరి 19, మహా.** ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తూ ఆ రాజకీయం ద్వారా ప్రజలను ఇబ్బంది పెడుతూ అభివృద్ధి జరగకుండా అడ్డుపడాలనే ఆలోచన చేస్తే అది రాజకీయ విజ్ఞత అనిపించుకోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం నరసింహపురం, బుచ్చిరెడ్డిపాలెం, బనగండ్లపాడు, తక్కెళ్ళపాడు, సకినవీడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎర్రుపాలెం మండలానికి చెందిన బిఆర్ ఎస్ నాయకులు వందల మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పు పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చేయకుండా కాళ్లల్లో అడ్డుగా కట్టే పెట్టడం మంచి రాజకీయ నాయకుడి లక్షణం కాదు అని ప్రతిపక్షాలకు సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని ఖర్చు వేసుకుంటూ ప్రజల అవసరాల కోసం పనిచేస్తూ ముందుకు పోతున్నదని వివరించారు. పాదయాత్రలో విన్న ప్రజల గుండె చప్పుడుని అంకెలుగా మార్చి ప్రజల సమస్యలను ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజా బడ్జెట్ ను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి బాటిల్ వేస్తున్నదని తెలిపారు. ప్రజలు ఇచ్చిన పదవులను బాధ్యతగా, సేవగా భావించి రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటల పాటు ప్రజా ప్రభుత్వంలోని పాలకులు కష్టపడుతున్నారని వెల్లడించారు. ఓట్లు వేసిన ప్రజల రుణం తీర్చుకోవడానికి వెన్నులో భయం పెట్టుకొని బాధ్యతతో ప్రజల అవసరాల కోసం పనిచేస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉంటున్నామని చెప్పారు. పదేళ్లు ధనిక రాష్ట్రాన్ని పరిపాలించిన గత బిఆర్ఎస్ పాలకులు 10 సంవత్సరాల కాలంలో రుణమాఫీని అమలు చేయలేకపోయారని విమర్శించారు. నాలుగు విడతల్లో అమలు చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అసలు అలాగే మిగిలిపోయిందని వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేని రుణమాఫీని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం ఏడాదిలోనే రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీకి 22 వేల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రైతు బంధు డబ్బులు ఇవ్వకుండా బిఆర్ఎస్ ఎగ్గొట్టిన డబ్బులను అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఒకే రోజు రూ.7,624 కోట్లు జమ చేసిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా ఈనెల 26 నుంచి ఇస్తున్నామని ఇస్తున్నామని, రూ.8400 కోట్ల రూపాయలు రైతు భరోసా డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నట్టు ప్రకటించారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ. 12వేల రూపాయలు ఇస్తామని, ఈనెల 26 తర్వాత మొదటి విడత ఇన్స్టాల్మెంట్ డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో వేస్తామని వెల్లడించారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు చొప్పున రైతులకు బోనస్ చెల్లిస్తున్నామని చెప్పారు.


పది సంవత్సరాలు అధికారంలో ఉండి డైట్ చార్జీలు పెంచకుండా గాలికి వదిలేస్తే.., విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా ఆలోచించి 40 శాతం డైట్ చార్జీలు పెంచడంతో పాటు 200% కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించి పాఠశాలల నిర్మాణాలకు పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలను అడియాసలు చేసి ఉద్యోగాలు ఇవ్వకుండా గత పాలకులు గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి ఏడాది లోపు 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా అధికారంలోకి రాగానే రాష్ట్ర మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజాప్రతి అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని ఏడాదికి 20 వేల కోట్లు, ఐదు సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేకుండా మహిళలకు రుణాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో ప్రవేశపెట్టిన వ్యవసాయ ఉచిత విద్యుత్తు పథకాన్ని ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నదని, రాష్ట్రంలోని 28 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నట్టు చెప్పారు. వ్యవసాయ పంపు సెట్ల ద్వారా రైతులకు అందిస్తున్న ఉచిత కరెంటుకు సంబంధించి ఏడాదికి 11 వేల కోట్ల రూపాయలను రైతుల పక్షాన డిస్కములకు ప్రభుత్వం చెల్లిస్తున్నదన్నారు. గత మార్చి ఒకటి నుంచి అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల రూ. 148.5 కోట్లు చెల్లిస్తున్నదని, ఇప్పటి వరకు విద్యుత్ శాఖకు రూ. 1485 కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. గత పాలకుల మాధిరిగా విలాసాలకు, అనవసర ఖర్చులకు ప్రజాధనాన్ని ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టమన్నారు. సంపద సృష్టించి సృష్టించిన సంపదను ప్రతి ఒక్కరికి పంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత పాలకుల మాదిరిగా నాలుగు గోడల మధ్యలో కూర్చొని మా అభిప్రాయాలను బలవంతంగా ప్రజలపైన రుద్దమని తెలిపారు. ప్రజల మధ్యనే నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజలు కడుతున్న పనుల ద్వారా వస్తున్న ప్రభుత్వ ఆదాయానికి సంబంధించిన ఖర్చులను ప్రతి గ్రామంలో ప్రజలకు తెలిసే విధంగా చాటి చెప్తామని చెప్పారు. ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కూడా గ్రామసభల్లోనే జరుగుతుందని ఇందులో ఎలాంటి అపోహలు అనుమానాలు ప్రజలు పెట్టుకోవద్దని సూచించారు.

# ఏపీజీబీ తరలింపు లేదని రాష్ట్ర ప్రభుత్వం విధాన ప్రకటన చేయాలి

## సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ ఎ.రఘునాథరెడ్డి డిమాండ్




**కడప జనవరి 18:** కడప జిల్లా మైదుకూరు బహిరంగ సభలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు చెప్పడాన్ని తాము స్వాగతిస్తున్నామని సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ ఎ. రఘునాథ రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. కానీ ముఖ్యమంత్రి మాటల్లో స్పష్టత లోపించిందని, ప్రభుత్వం విధానపరమైన అధికారిక ప్రకటన చేస్తేనే ఏపీజీబీ ప్రధాన కార్యాలయం అమరావతి తరలిపోతదన్న భరోసా రాయలసీమ వాసులకు కలుగుతుందన్నారు. కర్నూలుకు రావలసిన హైకోర్టు స్థానంలో బెంచి అన్నప్పుడే పాలకులపై ప్రజలకు అనుమానాలు పెరిగాయని అన్నారు. అందువల్ల రాయలసీమలోని టిడిపి, వైసీపీ, కాంగ్రెస్, వామపక్షాలు, బిజెపి అనుబంధ రైతు సంఘం, రాయలసీమ అభివృద్ధి వేదిక ఇలా అందరూ ఈ తరలింపు ఆలోచనను వ్యతిరేకిస్తున్నారన్నారు. అంతకుమించి రాయలసీమ వ్యాప్తంగా ఉన్న మేధావులు, న్యాయవాదులు, ప్రొఫెషనల్స్, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు, చాంబర్ ఆఫ్ కామర్స్, వాణిజ్య, పౌర సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ తరలింపు ఆలోచన పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. విభజన హామీలు, స్టీల్ ప్లాంట్, హైకోర్టు, పారిశ్రామిక రాయితీలు, విద్యాసంస్థలు ఇలా అనేక విషయాల్లో ఆశాభంగాలకు గురైన రాయలసీమ వాసులను యుధాలాప రాజకీయ ప్రకటనలు సంతృప్తి పరచవని రఘునాథ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏపీజీబీ ప్రధాన కార్యాలయం తరలింపు లేదని స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించినట్లు ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదని, పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే కాబట్టి, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన కోసం రాయలసీమ ఎదురు చూస్తున్నదన్నారు.



# మస్కట్లో కడప వ్యక్తి మృతి

## స్వదేశానికి రప్పిస్తానంటూ స్పందించిన మంత్రి లోకేశ్

**కడప :** కడప బిస్మిల్లా నగర్కు చెందిన షేక్ మొహమ్మద్ అనీష్ అన్సారీ ఉపాధి నిమిత్తం మస్కట్ వెళ్లి గుండెపోటుతో మరణించాడు. మృతదేహాన్ని తెప్పించేందుకు సాయం చేయాలని ఎస్ఎంఎస్ ద్వారా బంధువులు మంత్రి లోకేశ్ కు విన్నవించుకున్నారు. స్పందించిన లోకేశ్ 'జీవనోపాధి కోసం మస్కట్ వెళ్లిన అన్సారీ మృతి చెందటం అత్యంత బాధాకరం. వారిని స్వదేశానికి రప్పించేందుకు సాధ్యమైన ఏర్పాట్లు చేస్తాం. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి అని' అన్నారు.

# ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## చంద్రబాబు, మోదీ జోడీల నాయకత్వంలో మూడింతల ప్రగతి ఖాయం..కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**విజయవాడ, మహా :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. ఎన్డీఆర్ ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవం, ఎన్ఐడిఎం దక్షిణ సంస్థ కార్యాలయం అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఇక్కడ ఒకే సమయంలో మూడు కార్యక్రమాలు నిర్వహించుకున్నామని తెలిపారు. ఏపీలో కూటమికి మంచి విజయం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం కొండపావులూరులో ఎన్డీఆర్ ఎఫ్ రైజింగ్ డే వేడుకలు జరిగాయి. ఎన్డీఆర్ ఎఫ్ 10వ బెటాలియన్‌ను ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరై ప్రారంభించారు. ఎన్డీఆర్ ఎఫ్ పరికరాల గ్యాలరీని అమిత్‌షా సందర్శించారు. తిరుపతి రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ను.. వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు రామ్మోహన్, బండి సంజయ్, మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఎన్డీఆర్ ఎఫ్ ఉంటుందని అన్నారు. మనుషుల విపత్తు నుంచి కాపాడటానికి ఎన్డీఏ ముందు ఉంటుందని చెప్పారు. 2019 నుంచి ఏపీని ఏవిధంగా ధ్వంసం చేశారో మనమంతా చూశామని తెలిపారు. చంద్రబాబు, మోదీ జోడీల నాయకత్వంలో ఏపీ మూడింతల ప్రగతి సాధిస్తుందని అన్నారు. సీఎం చంద్రబాబు పరిపాలన దక్షతతో పని చేస్తున్నారని అన్నారు. ఆరు నెలల్లో ఏపీకి మోదీ రూ. 3 లక్షల కోట్లు సాయం అందించారని తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి రూ.11,440 కోట్లు సాయం కింద కేంద్రం కేటాయించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుర్తుచేశారు.





## ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ఇందిరమ్మ ఇండ్ల కోసం హౌసింగ్ శాఖను పునరుద్ధరించాం**

హౌసింగ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జనవరి 19, మహా:** కూడు గూడు గుడ్డ ... గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువైందని, అట్లాంటి ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ & క్యాలండర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. పేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందని అన్నారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పే దవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గారెంటీలు పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది అని దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సేనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రసిడెంట్ భాస్కర్ రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్పా పాల్గొన్నారు.

## అనుమతులు ఎలా.. ఎవరిచ్చారు?

**యెధేచ్ఛగా ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న అక్రమార్కులు.. పట్టించుకోని సంబంధిత అధికారులు**



**వరంగల్,గీసుగొండ మహా;** ప్రకృతి సిద్ధమైన గుట్టలను అక్రమార్కులు ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తున్నారు. ప్రకృతి సమతుల్యత ఉంటేనే జీవవైవిధ్యం బాగుంటుందని ప్రకృతిలో చెట్లు, గుట్టలు, నీళ్లు అన్ని ఉన్నప్పుడే సమాజానికి మేలు జరుగుతుంది. కొండలు గుట్టలు గ్రామాలకు ఆనవాళ్లుగా నిలుస్తాయి. ప్రకృతికి సంబంధించిన గుట్టలను యథేచ్ఛగా ధ్వంసం చేస్తున్నా.. అధికారుల్లో ఏమాత్రం చలనం లేదుకదా పట్టించుకోవడం లేదు. అసలు ప్రకృతి సంపదైన గుట్టలను ధ్వంసం చేసే అధికారం ఎవరు ఇచ్చారు..? వీరికి అనుమతులు ఎలా ఇచ్చారు..? అని మొగిలిచర్ల గ్రామస్తులు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇంటి అవసరాల కోసం ఒకట్రెండు ట్రాక్టర్ల మట్టి తెచ్చుకుంటేనే బెదిరింపులకు పాల్పడే రెవెన్యూ అధికారులు గుట్టలను రంపం చేస్తుంటే వీరికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ నిలదీస్తున్నారు. నిత్యం వాహనాల రాకపోకలతో దుమ్ము, దూలితో శ్వాసకోశ వ్యాధులు ప్రబలి ప్రాణాలు పోతున్నా.. పట్టించుకోరా అంటూ అధికారులను ప్రశ్నిస్తున్న అధికారుల్లో ఏమాత్రం చలనం లేదు. గుట్టలను పలుకుబడి కలిగిన ఓ కాంట్రాక్టర్ ధనదాహానికి కనుమరుగై పోతున్నాయి. రాత్రి, పగలు అనే తేడా లేకుండా 24 గంటలు టిప్పర్లతో మొరం తోలుతూ గుట్టలు కనుమరుగయ్యేలా తోడేసున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వరంగల్ నగరానికి కూతవేటు దూరంలోనే ఈ గుట్టలు ఉండటంతో మొరానికి బాగా డిమాండ్ ఉన్నది వరంగల్ ట్రైసిటిలో ఇళ్ళ నిర్మాణాలు చేసుకునే వారికి ఈ గుట్టల నుంచే మొరాన్ని సరఫర చేస్తున్నారని డిమాండ్ కూడా ఎక్కువగా ఉండటంతో మొరం దందా జోరుగా సాగిస్తున్నారు. గ్రామాలంటేనే మంచి ఆరోగ్యకరమైన వాతావారణం. పట్టణాల్లోని కాలుష్య కోరల్లో సతమతమయ్యేవారు శేష జీవితాన్ని, స్వచ్ఛమైన గాలి, ప్రశాంతమైన వాతావరణం కోసం గ్రామాలల్లో ఉంటారు.

అలాంటి గ్రామాలను మొరం కాంట్రాక్టర్ల ధనదహంతో నిత్యం వాహనాలు నడుస్తుండటంతో దుమ్ము, దూళీ తో కాలుష్యానికి మొగిలిచర్ల వాసులు అనారోగ్యాలకు గురవుతున్నారని కాలుష్యం వల్ల ప్రాణాలు పోతున్నా... అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. కా ట్రాక్టర్ల పైన ఎందుకు అంత మమకారం అంటూ మండిపడుతున్నారు. కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లు ప్రజల ప్రాణాలకన్న ఎక్కువైనాయి ... అంటూ మొగిలిచర్ల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు అధికారుల కనుసన్నల్లోనే మొరం దందా మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఓ బడా కాంట్రాక్టర్ అధికారులకు మామూళ్ళు ఇస్తూ తన మొరం దందాకు ఎదురు లేదన్నట్లుగా ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. ఈ దందా మొత్తం కూడా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని, అధికారుల అనుమతులు లేకుండా ఎలా తీస్తారంటూ నిలదీస్తున్నారు. రోజుకు వందల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మొరాన్ని సరఫరా చేస్తూ మొగిలిచర్ల వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపున శబ్ద కాలుష్యం, మరోవైపు దుమ్ము, దూళి కాలుష్యానికి అనారోగ్యాల పాలై మృత్యువాతకు పాల్పడుతున్నారు. అయినా... అధికారుల్లో చలనం లేకపోవడం పై మండిపడుతున్నారు. ఎవరైనా మొరం ఎందుకు తీసుకెళ్తున్నారంటూ ప్రశ్నిస్తే దాడులకు కూడా సిద్ధమ వుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఒక ట్రెండు సందర్భాలల్లో ప్రశ్నించినవారిపైన సదరు కాంట్రాక్టర్, బడా బాబు తన అనుచరులతో దాడులు చేయించారనే ఆరోపణలు లేకపోలేదు. ఇకనైనా అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ మొరం దందాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### చెరువులో దూకిన యువకుడు
## దొరకని ఆచూకీ

**ఇబ్రహీంపట్నం, జనవరి 19 మహా:** బత్తుల మహేష్ అనే యువకుడు ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడను సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎన్టీఆర్ఎఫ్ బృందాలు చెరువును జల్లెడ పడుతున్నాయి. ఇబ్రహీంపట్నం మండలం, చర్లపటేల్ గూడ గ్రామానికి చెందిన బత్తుల మహేష్, గత కొన్ని సంవత్సరాలుగా అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని తొర్రూరు గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. కొన్ని రోజులుగా ఇంట్లో పరిస్థితుల కారణంగా మనస్థాపాన్ని గురైన యువకుడు, శనివారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి బయటికి వెళ్లి, రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో యువకుడు కోసం అటు పోలీసులు, ఇటు కుటుంబ సభ్యులు గాలిస్తూ ఉండగా ఆదివారం ఉదయం ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు చిన్న తూం వద్ద అతని బైకు, హెల్మెట్, బ్యాగు లభ్యమయ్యాయి అని ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు. ఇంకో వైపు ఆ యువకుడు చెరువులో లేడని అంటున్నారు. అతని వాట్సాప్ నంబర్ యాక్టివ్గా ఉందని, మెసేజ్లు అన్ని చెక్ చేస్తున్నట్లు తెలిపారు. ఇంతకీ ఆ యువకుడు చెరువులో దూకాడా..? లేదా..? అన్నది సందేహంగా మారింది.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**గ్రామ సభల్లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చు**

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం, మహా:** అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులను అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత కలిగిన ప్రతీ వ్యక్తి కి కార్డులు అందజేస్తామన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొని ప్రజా పాలన ఆన్లైన్ లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ నెల 26 న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకం గా అమలు చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త ఆహార భద్రత కార్డు లకు అర్హులు అయిన లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని స్పష్టం చేశారు.

## గ్రామాల అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

**యువత, విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి**

గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి




**అబ్దుల్లాపూర్మెట్, జనవరి 19, మహా:** గ్రామాల అభివృద్ధికి యువత భాగస్వామ్యం కావాలని... అదే విధంగా యువత, విద్యార్థులు డ్రగ్సు్క సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్రెడ్డి అన్నారు. అనాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఏపీఎల్ -10, అనాజ్ పూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్-10 గెలుపొందిన టీమ్లకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం అనాజ్ పూర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ప్రథమ స్థానంలో గెలిచిన టీఎన్జీ టీమ్ కు ద్వితీయ స్థానంలో గెలిచిన ఓం సాయి రాం టీమ్ టీమ్ లకి బహుమతులు నగదు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ బహుమతి స్పాన్సర్స్ తాటిపల్లి విష్ణు గౌడ్, ఎర్కలి బాలకృష్ణ గౌడ్, బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ కండేగాని మహేందర్, కండేగాని చంద్రబాబు, గ్రౌండ్ క్లినింగ్ స్పాన్సర్ ఏర్పుల భాను , స్పాన్సర్స్ గుర్జని మురళీ గౌడ్, ఏర్పుల సమయ్య, కే వెంకట్ రెడ్డి, ఉప్పుల సురేష్, టీమ్ స్పాన్సర్స్ ఇ మహేందర్, ఎం. కరుణాకర్ రెడ్డి, కే వంశీ, టి నవీన్ గౌడ్, ఎస్ శంకర్, ఆర్ వినోద్, అనాజ్ పూర్ ప్రీమియర్ లీగ్ 10 నిర్వాహకులు మహేష్, హరికృష్ణ, సురేష్, సోనూ, సన్నీ, నరేష్ తో పాటు క్రీడాకారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం ఓవరాల్ ఛాంపియన్స్




**బహుమతి ప్రధానం చేసిన సీపీ**

**హనుమకొండ, మహా:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025లో సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం 125 పతకాలను గెలుచుకోని ఒవరాల్ చాంఫియన్ షిప్ సాధించగా, ఈస్ట్జోన్ 51, సెంట్రల్ జోన్ 50, వెస్ట్జోన్ 19, ఇతర విభాగాల జట్టు 21 పతకాలను గెలుచుకున్నారు. ఈ నెల 17వ తేది తారీకు నుండి మూడురోజుల పాటు హనుమకొండ జవహర్‌లాల్ నేహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న వరంగల్ కమినరేట్ పోలీసుల క్రీడలు ఆదివారం విజయవంతంగా ముగిసాయి. ఈ క్రీడల ముగింపు దశలో ఆదివారం నిర్వహించిన ముగింపు వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ జట్టు, డిసిపి అధికారుల జట్ల మధ్య నిర్వహించిన టంగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహించగా సిపి 2`1తో విజయం సాధించింది. అనంతరం ఈ క్రీడల్లో విజయం సాధించిన పోలీస్ క్రీడాకారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం విధినిర్వహణలో వుండే పోలీసులకు ఈ క్రీడలు ఉల్లాసాన్ని కలిగించాయని. ఈ క్రీడల్లో రాణించడం ద్వారా దేహదారుడ్యంతో పాటు, ఆరోగ్య సమస్యలు దరిచేరవని. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు ఇక్కడ ఏస్థాయిలో క్రీడల్లో తమ ప్రతిభ కనబరచారో అదే స్థాయిలో త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయిలో పోలీస్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించాలని పోలీస్ కమిషనర్ క్రీడాకారుకు సూచించారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్‌సలీమా, రాజమహేంద్ర నాయక్, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ చేతన్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలతో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## నేడు జరిగే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, మహా:** వరంగల్ కలెక్టరేట్ లో జనవరి 20వ తేదీ (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు సర్వే ప్రక్రియలో, ఈ నెల 21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో జిల్లా, మండల స్థాయి అధికారులు నిమగ్నమై ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేసినట్లు, ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.



## నిర్మల్ కవులకు జాతీయ పురస్కారాలు

**నిర్మల్ మహా :** నిర్మల్ కవులను జాతీయ పురస్కారాలు వరించాయి.ఆదివారం కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో శ్రీ గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థ శ్రీ ఆర్యాణి సకల కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సంక్రాంతి ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. గత నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా రోజు కవిత్వాన్ని రాస్తున్న కవి రచయిత ప్రభుత్వ ఉపాధ్యాయులు అంబటి నారాయణ కు సాహితీ రత్న, గత నాలుగు దశాబ్దాలుగా సాహితీ సేవలతో పాటు సామాజిక సేవలు చేస్తున్న నేరెళ్ల హనుమంతుకు సాహితీ కిరణం అవార్డులు బహుకరించారు. స్వర్ణ కంకణం,శాలువ, జ్ఞాపికతో సత్కరించారు.ఈ సందర్భంగా ఇంతకు నీవెవరు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అవార్డు గ్రహీతలను నిర్మల్ జిల్లా సాహితీ ప్రియులు , మిత్రులు అభినందించారు.

## ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

**47 మందికి గాయాలు**



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం సంభవించింది. నార్నూర్ మండలం మాలేపూర్ ఘాట్‌లో డీసీయం వాహనం బోల్తా పడింది.మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కోట పరందోళి లో గల జంగుబాయి జాతరకు వెళ్తున్న క్రమంలో ఘాట్ రోడ్డు పై వాహనం ఒక్కసారిగా బోల్తా కొట్టింది. అయితే ప్రయాణ సమయంలో డీసీఎంలో 60 మంది భక్తులున్నట్టు సమాచారం .వీరిలో 47 మందికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయ పడిన వారిని ఆదిలాబాద్ రిమ్స్ కు స్వల్ప గాయాలైన వారిని నార్నూర్ ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు.భక్తులంతా గుడిహత్నూర్ మండలం సూర్జపూర్ గ్రామ ఆదివాసీలుగా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు .

## పనుల్లో కొరవడిన నాణ్యత

**అధికారుల పర్యవేక్షణ కరువు.. పట్టించుకోని ప్రజా ప్రతినిధులు**




**ఆదిలాబాద్ మహా :** గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న 353బి జాతీయ రహదారి పనుల్లో నాణ్యత కొరవడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జైనథ్ మండలం భోరజ్ నుండి బేల మండలం ఉపాసనలా వరకు దాదాపు 33 కిలోమీటర్ల మేర రెండు వరసల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 360 కోట్ల రూపాయలు అంచనా వేసింది.కానీ టెండర్ లో కాంట్రాక్టర్ 40 శాతం తక్కువ చేసి 353 బి జాతీయ రహదారిని 194 కోట్లకే దక్కించుకున్నారు.అయితే నిర్మాణ పనుల ప్రారంభం నుండి ప్రజల నుండి అసంతృప్తి వ్యక్తమవుతోంది.జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని పలుమార్లు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇంజనీర్లు అధికారుల పర్యవేక్షణ లేక గుత్తేదారుల ఇష్టారాజ్యంగా పనులు జరుగుతున్నట్టు ఆరోపణలున్నాయి.అటు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినవస్తున్నాయి

**గుత్తేదారు జేబు నింపుకునేందుకే రోడ్డు- స్థానికుడు**

రోడ్డు వర్క్ అసలేం బాగాలేదు.నిబంధలకు లోబడి పనులు జరుగుత లేవు. అంతా నాసిరకం పనులే.వాహనాలు వెళ్తుంటే వేసిన తారు రోడ్డు పై దుమ్ములేచి ఇబ్బందులవుతున్నాయి.అక్కడక్కడ కంకర బయట పడుతున్నది. ఎంపీ, ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నరో తెల్వదు. ఒక్కరి పర్యవేక్షణ కూడా లేదు. గుత్తేదారు ఇష్టం వచ్చినట్టు పనులు చేస్తున్నడు. ఇది జేబులు నింపుకునేందుకే తప్ప మరొకటి కాదు.

**అంతా అవినీతే - స్థానికుడు**

రోడ్డు పనులలో అంతా అవినీతే కనిపిస్తుంది. తక్కువ టెండర్ కు పనులు దక్కించుకుని తూతూమంత్రంగా నిర్మాణం చేస్తున్నరు. జాతీయ రహదారి కుండాల్సిన నాణ్యత పనుల్లో కనిపించడంలేదు. ఏ ఒక్కరు కూడా పట్టించుకోవడంలేదు. ఇలా పనులు జరిగితే రోడ్డు పనికి రాదు.

## బాలుడి హత్య కేసు చేధించిన నిర్మల్ జిల్లా పోలీసులు

**ప్రెస్ మీట్‌లో వివరాలు వెల్లడించిన ఏఎస్పీ**

**నిర్మల్ మహా :** నిర్మల్ రూరల్ మండలం చిట్యాల్ గ్రామంలో శనివారం బాలుడిని హత్య చేసిన నిందితుని అరెస్టు చేసినట్లు అదనపు ఎస్పీ రాజేష్ మీనా తెలిపారు. ఆదివారం నిర్మల్ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. చిట్యాల గ్రామానికి చెందినా తోకల రాజేశ్వర్ అనే యువకుడికి హోమో సెక్స్ అలవాటు ఉందని పేర్కొన్నారు. కామవాంఛ తీర్చుకోవడానికి శుక్రవారం అర్ధ రాత్రి సమయంలో అదే గ్రామనికి చెందిన 13 ఏళ్ళ రిషి అనే బాలుడిపై అత్యాచారానికి పాల్పడ్డట్టు తెలిపారు. విషయం ఎవరికైనా తెలుస్తుందని భయపడి మద్యం మత్తులో బాలున్ని అతి కిరాతకంగా బండరాయితో కొట్టి దారుణంగా హత్య చేసినట్టు వివరించారు. ఈ విషయమై బాలుడి తల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్పీ జానకి షర్మిల నేతృత్వంలో ముమ్మరంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్సై లింబాద్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈపీఎఫ్ సేవలు సరళతరం

## ఇక సులభంగా ఆన్‌లైన్‌లో ఉద్యోగుల వ్యక్తిగత వివరాలను సవరించుకునే అవకాశం




**న్యూఢిల్లీ, జనవరి 18:** పీఎఫ్ చందాదారులకు ఉద్యోగ భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్‌వో శుభవార్తను అందించింది. పీఎఫ్ చందాదారులు తమ పేర్లను, పుట్టిన తేదీ తదితర వివరాలను మార్చుకోవడాన్ని మరింత సులభతరం చేసింది. ఇకపై యజమాని, ఈపీఎఫ్‌వో ఆమోదం అవసరం లేకుండానే ఆన్‌లైన్‌లో సులువుగా మార్చుకునే వీలు కల్పించింది. ఈకేవైసీ పూర్తి చేసిన ఈపీఎఫ్ ఖాతాలను యజమాని జోక్యం లేకుండానే ట్రాన్స్‌ఫర్ చేసుకునే మరో సదుపాయాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన సేవలను కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయా ప్రారంభించారు. ఈపీఎఫ్‌వో చందాదారులకు సంబంధించి వ్యక్తిగత వివరాలు పేరు, పుట్టిన తేదీ, తండ్రి/తల్లి పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగంలో చేరిన తేదీ, ఉద్యోగం వీడిన తేదీ వంటి వివరాలు ఇక నుంచి సులభంగా మార్చుకోవచ్చును. 2017 అక్టోబర్ 1 తర్వాత జారీ అయిన ఈపీఎఫ్‌వో చందాదారులు ఈ కొత్త సదుపాయాన్ని వినియోగించుకోవచ్చును. ఇందుకోసం ఎలాంటి డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేదు. అలాగే అంతకుముందు ఉన్న చందాదారులు ఈపీఎఫ్ ఆమోదం అవసరం లేకుండానే యాజమాన్యమే అవసరమైన మార్పులు చేసుకునే పెసులుబాటు ఉన్నది. ఇందుకు అవసరమైన డాక్యుమెంట్లను కూడా తగ్గించినట్లు పేర్కొంది. ఈపీఎఫ్‌వో చందాదారుల్లో 27 శాతం మంది ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటిని సులభతరంగా వ్యక్తిగత వివరాలు సవరించుకోవాలనే ఉద్దేశంతో ఈ నూతన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మాండవీయా తెలిపారు. ఉద్యోగులు తమ పనిభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ఈ సమయంలోనూ ఈపీఎఫ్‌లో మార్పులు చేయడానికి ఆఫీసుల చుట్టు తిరగాల్సి వస్తున్నదని, ఈ భారం నుంచి తగ్గించాలని వచ్చిన విజ్ఞప్తులతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. మరోవైపు, ఆధార్‌తో లింక్ చేయని పీఎఫ్ ఖాతాల్లో మార్పులు చేయాలంటే డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8 లక్షలకు పైగా రిక్వెస్ట్‌లు వచ్చాయని, వీటిలో 40 శాతం సమస్యలను ఐదు రోజుల్లో పరిశీలించగా, 47 శాతం రిక్వెస్ట్‌లు 10 రోజుల్లో పూర్తైనట్లు తెలిపారు. ఈ తాజా నిర్ణయంతో 45 శాతం మందికి తక్షణమే ఊరట లభించనుండగా, మరో 50 శాతం కరెక్షన్లు యజమాని దగ్గర పరిష్కారం కానున్నాయి.

## ప్రపంచంలో తొలి సీఎన్‌జీ స్కూటర్

**న్యూఢిల్లీ, జనవరి 18:** ప్రపంచంలో తొలి సీఎన్‌జీ స్కూటర్ అందుబాటులోకి రాబోతున్నది. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టీవీఎస్..జూపిటర్ సీఎన్‌జీ మాడల్‌ను ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించింది. జూపిటర్ 125 సీఎన్‌జీ పేరుతో పిలవబడే ఈ స్కూటర్ కిలో సీఎన్‌జీకి 84 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. సీఎన్‌జీ ట్యాంక్‌తోపాటు రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంక్‌తో ఈ స్కూటర్‌ను తీర్చిదిద్దింది. 124.8 సీసీ సామర్థ్యంతో రూపొందించిన ఈ స్కూటర్ గంటకు 80 కిలోమీటర్లు వేగంతో దూసుకుపోనున్నది.




## కొటక్ బ్యాంక్ లాభం 4,701 కోట్లు




**ముంబై, జనవరి 18:** ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సేవల సంస్థ కొటక్ మహీంద్రా బ్యాంక్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,701 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,265 కోట్ల లాభంతో పోలిస్తే 10.22 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.14,096 కోట్ల నుంచి రూ.16,050 కోట్లకు చేరుకున్నట్లు, అలాగే నిర్వహణ ఖర్చులు కూడా రూ.9,530 కోట్ల నుంచి రూ.10,869 కోట్లకు ఎగబాకాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ స్వల్పంగా పెరిగి 1.49 శాతం నుంచి 1.50 శాతానికి చేరుకున్నాయి. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.794 కోట్ల నిధులను వెచ్చించింది. క్రితం ఏడాది కేటాయించిన రూ.660 కోట్లతో పోలిస్తే భారీగా పెరిగాయి.

## రెండోరోజూ అదే జోష్.. ఆటో ఎక్స్‌పోలో కొనసాగుతున్న ఈవీల జోరు




**న్యూఢిల్లీ, జనవరి 18:** దేశీయ ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీల జోరు కొనసాగుతున్నది. వరుసగా రెండో రోజు శనివారం కూడా ప్రధాన ఆటోమొబైల్ సంస్థలతోపాటు చిన్నస్థాయి సంస్థలు కూడా పలు ఈవీలను ప్రదర్శించాయి. ఈసారి జరుగుతున్న ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చాయి కంపెనీలు. సోలార్‌తో నడిచే ఈవీతోపాటు ప్రీమియం ఈవీ కార్లు, కమర్షియల్ వాహనాలు, ట్రక్కులు, స్కూటర్లు, చిన్నస్థాయి కమర్షియల్ వాహనాలతో ఆటోమొబైల్ ఎగ్జిబిషన్ కళకళలాడింది.

**సోలార్‌తో నడిచే ఈవీ**

ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. తాజాగా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాన్ని దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది వావే మొబిలిటీ. ఈవా పేరుతో విడుదల చేసిన ఈ కారు రూ.3.25 లక్షలు మొదలుకొని రూ.6 లక్షల గరిష్ఠ ధరతో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా కంపెనీ సీవోవో విలాస్ దేశ్‌పాండే మాట్లాడుతూ.. సోలార్‌తో నడిచే ఈ వాహనానికి దేశీయంగా డిమాండ్ ఉంటుందని ఆశిస్తున్నట్లు, వచ్చే ఏడాది మధ్య నుంచి కమర్షియల్ ఉత్పత్తిని ప్రారంభించాలనుకుంటున్నట్లు చెప్పారు. ఈ వాహనాన్ని బుకింగ్ చేసుకున్న కస్టమర్లు ఇంచుమించు రెండేండ్లు వేచిచూడాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది చివరి నుంచి డెలివరీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ వాహనాలు కేవలం పుణె, బెంగళూరు నగరాల్లో మాత్రమే విక్రయించనున్నట్లు చెప్పారు. మూడు రకాల్లో నివా, స్టెల్లా, వెగా పేర్లతో లభించనున్న ఈ కారు ఈ నెల చివరి నుంచి ముందస్తు బుకింగ్‌లు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**విన్‌ఫాస్ట్ ప్రీమియం ఈవీ కార్లు**


వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ ఆటో..దేశీయ మార్కెట్లోకి రెండు ప్రీమియం ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో అందుబాటులోకి రానున్న వీఎఫ్ 7, వీఎఫ్ 6 మాడళ్లు కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్లను తయారు చేయడానికి తమిళనాడులో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు విన్‌ఫాస్ట్ ఆసియా సీఈవో ఫామ్ సన్హా చౌ తెలిపారు.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



## ప్రభుత్వ స్కూల్‌లో టీచర్స్ రొమాన్స్.. వీడియో వైరల్‌తో సస్పెండ్



**జైపూర్:** ఇద్దరు టీచర్లు ప్రభుత్వ స్కూల్‌లో రొమాన్స్‌లో తేలియాడారు. వారిద్దరూ ముద్దులు పెట్టుకుని, కౌగిలించుకుని అసభ్యకరంగా ప్రవర్తించారు. వారి చర్యలకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేశారు. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అజోలియా ఖేడా గ్రామంలోని సలేరాలో ఉన్న ప్రభుత్వ సీనియర్ సెకండరీ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. సోషల్ సైన్స్ టీచర్ అరవింద్‌నాథ్ వ్యాస్, ఒక మహిళా ఉపాధ్యాయురాలితో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నాడు. దీంతో ఆ ప్రభుత్వ స్కూల్లో వారిద్దరూ పలుమార్లు సరస శృంగారాల్లో మునిగిపోయారు. కాగా, గత ఏడాది డిసెంబర్‌లో ఆ ఇద్దరు టీచర్లు కౌగిలించుకుని, ముద్దులు పెట్టుకుని అసభ్యకర చర్యలకు పాల్పడ్డారు. ఈ వీడియో క్లిప్ తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ ఉపాధ్యాయుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు స్పందించారు. ప్రభుత్వ స్కూల్‌లో రొమాన్స్‌లో తేలియాడిన ఆ ఇద్దరు టీచర్లను సస్పెండ్ చేశారు.




## మహాకుంభ మేళాలో అగ్ని ప్రమాదం

### పరుగులు తీసిన భక్తులు..!

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించింది. సాధువుల కోసం వేసిన టెంట్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో సంఘటనా స్థలం మొత్తం భారీగా పొగ కమ్మేసింది. మంటలు ఎగిసిపడడంతో భక్తులు దూరంగా వెళ్లిపోయారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియాలేదు. సంఘటనా స్థలంలో ఫైర్ ఇంజిన్లను మోహరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. యూపీ ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 1.7 మిలియన్లకుపైగా భక్తులు మహాకుంభ మేళాకు హాజరయ్యారు. ఏడో రోజు 1.7 మిలియన్ల మందికిపైగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు చేసినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. జనవరి 18 నాటికి మహా కుంభమేళా సందర్భంగా సంగం త్రివేణిలో 77.2 మిలియన్లకుపైగా యాత్రికులు స్నానాలు చేసినట్లు పేర్కొంది. ఆదివారం తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కమ్మేసినా.. భక్తులు భారీగా తరలివచ్చి స్నానాలు ఆచరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను లెక్క చేయకుండా తరలివస్తున్నారు. మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనున్నది.

## స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి..


### నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం



**రాంచీ:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన తర్వాత జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు తొలిసారి రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలు మార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్ట్ కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది.

కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీలోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి, సిమ్డేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీహజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార్ఖండ్ రైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్ట్ సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కిలోమీటర్లు, గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు. మరోవైపు ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత ఏడాది ఆగస్ట్‌లో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ.6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## వ్యక్తిని చెంపపై కొట్టి, కాలితో తన్నిన ట్రాఫిక్ పోలీస్



**భోపాల్:** ఒక వ్యక్తిపై ట్రాఫిక్ పోలీస్ జులుం ప్రదర్శించాడు. అతడ్ని లాగి కిందపడేశాడు. పైకి లేచిన ఆ వ్యక్తి చెంపపై కొట్టాడు. కాలితో తన్నాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ ట్రాఫిక్ పోలీస్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. ఆనంద్ నగర్ కూడలి వద్ద గవర్నర్ కాన్వాయ్ వెళ్తుండగా ఒక వ్యక్తి రోడ్డు పక్కగా నిల్చొన్నాడు. అక్కడున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అతడ్ని చూసి ఆగ్రహం చెందాడు. పరుగున ఆ వ్యక్తి వద్దకు చేరుకున్నాడు. అతడ్ని లాగి కిందపడేశాడు. పైకి లేచి నడిచి వెళ్తున్న ఆ వ్యక్తిని కాలితో తన్నడంతోపాటు అతడి చెంపపై కొట్టాడు. కాగా, ఒకరు మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అకారణంగా ఆ వ్యక్తిపై దాడి చేసిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) దీనిపై స్పందించారు. ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు. ఎవరిది తప్పో అన్నది తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తామని చెప్పారు.

## ఆలయంలోని విగ్రహాల చోరీపై వ్యక్తి ఫిర్యాదు.. అతడే దొంగ అని తేల్చిన పోలీసులు



**లక్నో:** ఒక ఆలయంలోని దేవుడి విగ్రహాలు చోరీ అయ్యాయి. ఆ గుడి బాధ్యతలు చూసే వ్యక్తి దీని గురించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అయితే ఫిర్యాదు చేసిన వ్యక్తి మరికొందరితో కలిసి దేవుడి విగ్రహాలను దొంగిలించినట్లు తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. పద్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతంలో పురాతన రామాలయం ఉంది. వంశీదాస్ అనే వ్యక్తి గత మూడేళ్లుగా ఆ గుడి నిర్వహణను పర్యవేక్షిస్తున్నాడు. ఆలయంలోని పురాతన దేవుడి విగ్రహాలు చోరీ అయ్యాయని జనవరి 14న పోలీస్ స్టేషన్‌లో అతడు ఫిర్యాదు చేశాడు. రాముడు, సీత, లక్ష్మణుడి విగ్రహాలు మాయమయ్యాయని చెప్పాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఆలయంలోని దేవుడి విగ్రహాల చోరీపై ఫిర్యాదు చేసిన వంశీదాస్ వాటిని దొంగిలించినట్లు దర్యాప్తులో తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. జనవరి 18న అతడితోపాటు లవ్‌కుష్ పాల్, కుమార్ సోని, రామ్ బహదూర్ పాల్‌ను అరెస్ట్ చేశారు. వారు దొంగిలించి దాచిన దేవుడి విగ్రహాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు ఆలయ యాజమాన్యం అంశంలో గురువు మహారాజ్ జైరామ్, సాతువా బాబాతో వంశీదాస్‌కు చాలా కాలంగా వివాదం ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఆలయ ఆస్తిని జైరామ్ దాస్ తన మేనల్లుడికి బదిలీ చేయడం గురించి అతడికి తెలిసిందని చెప్పారు. దీంతో మరో ముగ్గురితో కలిసి దేవుడి విగ్రహాలు దొంగిలించి వాటిని అమ్మేందుకు వంశీదాస్ కుట్రపన్నినట్లు దర్యాప్తులో తెలిసిందని పోలీస్ అధికారి వెల్లడించారు.



# స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది

## మీనాక్షి చౌదరి

నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడిదర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సంక్రాంతికి వస్తున్నాం టీమ్

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఈ పండుగకు సూపర్ హిట్‌ను అందుకున్నాడు నిర్మాత దిల్ రాజు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన చిత్రమిది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్యా రాజేశ్ కథానాయికలుగా నటించారు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా హౌస్ ఫుల్ బోర్డ్‌తో నడుస్తుంది. మహిళా ప్రేక్షకులు అధిక సంఖ్యలో థియేటర్లకు వెళ్లి ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఈ చిత్రం ఇంతటి ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్రబృందం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో నిర్మాత దిల్ రాజుతో పాటు అతడి భార్య అనిత.. శిరీష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్యా రాజేశ్, మీనాక్షి చౌదరి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వీరికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం బయటకి రాగా.. అభిమానులు వీరితో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

# ఈ తరానికి కన్నప్ప ఎవరంటున్న మంచు విష్ణు



టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు నటిస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.కాగా బెంగళూరులో కన్నప్ప ప్రమోషన్స్ షురూ చేసింది విష్ణు టీం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో విష్ణు మాటలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.

కన్నడ నేల నుంచి కన్నప్ప ప్రమోషన్స్ మొదలుపెట్టడం ఆనందంగా ఉందన్నాడు విష్ణు. కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ మొదటిసారిగా కన్నప్ప సినిమా చేశారు. ఆ తర్వాత శివరాజ్‌కుమార్ చేశారు. తెలుగులో బాపు దర్శకత్వంలో స్వర్గీయ కృష్ణంరాజు కన్నప్ప చేశారు. మేం మళ్లీ ఇప్పుడు కన్నప్ప కథను చెప్పబోతున్నాం. ఈ తరానికి కన్నప్ప ఎవరు..? ఆయన కథ ఏంటీ..? ఆయన చేసిన గొప్ప కార్యాలేంటి అనేది క్లియర్‌గా చూపించాలనే కన్నప్ప సినిమా చేస్తున్నామన్నాడు.

ముఖేశ్ కుమార్ సింగ్ బుల్లితెరపై ఒక లెజెండ్ . మహాభారతం సీరియల్‌ను ఆయన అద్భుతంగా తెరకెక్కించారన్నాడు విష్ణు. కన్నప్ప కోసం భారత్ నుంచి టీంను న్యూజిలాండ్‌కు తీసుకెళ్లాం. ఇతర దేశాల నుంచి కూడా టెక్నీషియన్లను తీసుకొచ్చాం. శరత్‌కుమార్ టైంకు సెట్‌కు వచ్చేశారు. ప్రభుదేవా అన్న అడిగిన వెంటనే మా ప్రాజెక్ట్ కోసం వచ్చారు. అసలు ఈ కథ అనుకున్నప్పుడు రాక్‌లైన్ వెంకటేశ్‌కే ఫోన్ చేసి చెప్పా. అద్భుతంగా ఉంటుంది చెయ్ అంటూ నాకు ధైర్యాన్నిచ్చారు. ఆ శివుడి ఆజ్ఞతోనే ఈ సినిమా మొదలైందనిపిస్తుంది. శివుడి ఆశీస్సులతో ఈ చిత్రంతో ఏప్రిల్ 25న మీ ముందుకు రాబోతున్నామన్నాడు . ఈ మూవీకి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, Ava Entertainment బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# భారీ ప్లాన్‌తో వస్తోన్న విజయ్ కనకమేడల

## స్టన్నింగ్‌గా భైరవం టీజర్ అప్‌డేట్ లుక్

ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ భైరవం. బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. అదితీశంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. భైరవం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. తాజాగా టీజర్ అప్‌డేట్ పోస్టర్ వదిలారు. భైరవం టీజర్‌ను జనవరి 20న అమీర్‌పేట్‌లోని ఏఏఏ సినిమాస్‌లో లాంచ్ చేయబోతున్నట్టు ప్రకటిస్తూ.. కొత్త లుక్ విడుదల చేశారు. మనోజ్, బెల్లంకొండ, నారా రోహిత్ ఒకే ఫార్మాట్‌లో సీరియస్ లుక్‌లో కనిపిస్తూ టీజర్‌పై అంచనాలు అమాంతం పెంచేస్తున్నారు. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న భైరవంలో మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు ఇప్పటి వరకు వచ్చిన లుక్స్, తాజా పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.



# క్రీడా వార్తలు SPORTS NEWS

# సంజు శాంసన్ కెరియర్ నాశనం చేస్తున్నారన్న శశిథరూర్..!

## ఎంపిక కాకపోవడానికి కారణాలేంటో చెప్పిన కేసీఏ ఛైర్మన్..!

ఫిబ్రవరిలో జరగనున్న ఐసీసీ చాంపియన్స్ (ట్రోఫీ) కి బీసీసీఐ శనివారం జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యుల జట్టులో యువ ఆటగాడు సంజు శాంసన్‌కు చోటు దక్కలేదు. ఇటీవల ఫుల్ ఫామ్‌లో ఉన్న శాంసన్‌ను ఎంపిక చేయకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. కీపర్లుగా రిషబ్ పంత్, కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేశారు. ఈ క్రమంలో శాంసన్‌పై కేరళ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జయేష్ జార్జ్ మండిపడ్డారు. విజయ్ హజారే ట్రోఫీలో శాంసన్ రాష్ట్ర జట్టు తరఫున ఆడలేదని.. అందుకే ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాలేదని భావిస్తున్నారన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కేరళ క్రికెట్ అసోసియేషన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ మధ్య జరిగిన శిక్షణా శిబిరానికి హాజరు కాలేకపోయిన విషయాన్ని శాంసన్ ఇప్పటికే కేసీఏకు ఎలా తెలిపాడో థరూర్ వివరించారు.








### శాంసన్ కెరీర్ నాశనం చేస్తున్నారని ఆరోపణలు

సోషల్ మీడియా వేదికగా కేరళ క్రికెట్ అసోసియేషన్‌పై శశి థరూర్ మండిపడ్డారు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ టోర్నమెంట్ల మధ్య శిక్షణా శిబిరానికి హాజరు కాలేకపోయినందుకు విచార వ్యక్తం చేస్తూ శాంసన్ కేసీఏకు లేఖ రాశాయని.. ఆ తర్వాత అతన్ని కేరళ జట్టు నుంచి తొలగించారని ఆరోపించారు. దీని కారణంగా జాతీయ జట్టు నుంచి తొలగించారని విమర్శించారు. విజయ్ హజారేలో అత్యధిక స్కోర్ 212 (నాటౌట్), భారతదేశం తరఫున వన్డేల్లో సగటున 56.66 (దక్షిణాఫ్రికాతో జరిగిన చివరి ఇన్నింగ్స్‌లో సెంచరీతో సహా) ఉన్న బ్యాట్స్‌మన్, క్రికెట్ నిర్వాహకుల అహంకారం కారణంగా శాంసన్ కెరియర్ నాశనమం అవుతుందన్నారు. శాంసన్‌ను జట్టు నుంచి తప్పించి విజయ్ హజారే ట్రోఫీలో కేరళ జట్టును క్వార్టర్ ఫైనల్‌కు చేరకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఏ యాజమాన్యం బాధపడడం లేదా? అంటూ విమర్శించారు. క్రికెటర్ సంజు శాంసన్ తీరుపై కేసీఏ ప్రెసిడెంట్ విమర్శలు గుప్పించారు. చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాకపోవడంపై జయేశ్ జార్జ్‌ను మీడియా ప్రశ్నించింది. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ శాంసన్ క్రమశిక్షణ వ్యవహరించలేదన్నారు. అయితే, హజారే ట్రోఫీకి దూరమవడం కారణంగా జాతీయ జట్టులోకి తీసుకోలేని తాను కచ్చితంగా చెప్పలేనన్నారు.

# షూటర్ మను భాకర్ ఇంట్లో విషాదం..

## రోడ్డు ప్రమాదంలో అమ్మమ్మ, మామయ్య దుర్మరణం..!



షూటర్ మను భాకర్ ఇంట్లో విషాదం చోటు చేసుకున్నది. రోడ్డు ప్రమాదంలో మను భాకర్ అమ్మమ్మ, మామయ్య రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. హర్యానాలోని చర్ఖీ దాదరీలోని మహేంద్రగఢ్ బైపాస్ జరిగిన ప్రమాదంలో ఇద్దరూ దుర్మరణం పాలయ్యారు. స్కూటీ, బ్రెజ్జా కారు ఢీకొట్టడంతో ఇద్దరూ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన తర్వాత.. డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతుల మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం కోసం సివిల్ ఆసుపత్రికి పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పారిస్ ఒలింపిక్ పతక విజేత షూటర్ మను భాకర్ మామయ్య యుధ్వీర్ సింగ్ ప్రా, అమ్మమ్మ సావిత్రిదేవి ప్రాణాలు కోల్పోయారు. యుధ్వీర్ (50) రోడ్‌వేస్ డ్రైవర్ కాగా.. సావిత్రి దేవి (70) కూడా క్రీడాకారిణి. ఆమె కూడా జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. యుధ్వీర్ ఇల్లు మహేంద్రగఢ్ బైపాస్‌లో ఉంది. స్కూటీపై డ్యూటీకి వెళ్తున్నాడు. అదే సమయంలో ఆయన వెంట సావిత్రిదేవిని తీసుకెవెళ్తున్నారు. తమ్ముడి ఇంటి వద్ద దింపేందుకు వెళ్తున్న సమయంలో కలియానా మలుపు వద్దకు చేరుకోగానే.. అదుపు తప్పుతూ వచ్చిన కారు స్కూటీని ఢీకొట్టింది. ఆ తర్వాత వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో సావిత్రిదేవి, యుధ్వీర్ ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు ప్రస్తుతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫైనల్లో భారత్ ఖో ఖో ప్రపంచకప్

**న్యూఢిల్లీ:** అరంగేట్రం ఖోఖో ప్రపంచకప్‌లో ఆతిథ్య భారత్ అదరగొడుతున్నది. గ్రామీణ క్రీడలో తమకు తిరుగులేదని చాటిచెబుతూ మెగాటోర్నీలో భారత పురుషుల, మహిళల జట్లు ఫైనల్లోకి దూసుకెళ్లాయి. శనివారం జరిగిన వేర్వేరు సెమీస్ మ్యాచ్‌లో మన జట్లు దుమ్మురేపాయి. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పురుషుల సెమీస్‌లో భారత్ 6242తో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. పాయింట్ల కోసం ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. తొలి టర్న్‌లో ప్రతీక్ వైకర్, ఆదిత్య గన్పులెను దక్షిణాఫ్రికాన్లు సమర్థంగా నిలువరించగా, రెండో బ్యాచ్‌లో వచ్చిన అనికేత్ పోతె సఫారీలను రెండున్నర నిమిషాల పాటు అడ్డుకున్నాడు. రెండో టర్న్‌లో నిఖిల్, ఆదిత్య, గౌతమ్ రాణించడంతో భారత్ 2420 ఆధిక్యం కనబరిచింది. కీలకమైన మూడో టర్న్‌లో రామ్‌జీ కశ్యప్, పబనీ సబర్, సుయాశ్ రాణించడంతో టీమ్‌ఇండియా గెలుపు ఖరారైంది. మరోవైపు ఓమహిళల సెమీస్‌లో భారత్ 6616తో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. ఆదివారం జరిగే ఫైనల్లో నేపాల్‌తో భారత్ తలపడుతుంది.




# చాంపియన్స్ ట్రోఫీలో ఆడేది 2023 ప్రపంచకప్ జట్టే..!

## మారింది నలుగురు ప్లేయర్స్ మాత్రమే సుమీ..!

ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ శనివారం ముంబయిలో 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. అయితే, ఇందులో పెద్దగా మార్పులేమీ కనిపించలేదు. దాదాపు 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొన్న జట్టు సభ్యులే ఉన్నారు. కొత్తగా నలుగురి ఆటగాళ్లను తప్పించి.. వారి స్థానంలో మరో నలుగురికి స్థానం కల్పించింది. ఈ నలుగురిలో ఇద్దరు కొత్తగా ఐసీసీ వన్డే టోర్నీలో ఆడనున్నారు.

### 2023 ODI ప్రపంచ కప్ Vs 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికైన జట్టులో వన్డే ప్రపంచ కప్ జట్టులో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, రవీంద్ర జడేజా ఉన్నారు. కొత్తగా వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ చేరారు. ఈ నలుగురికి ఇదే తొలి చాంపియన్స్ ట్రోఫీ కావడం విశేషం. అయితే, అర్ష్‌దీప్, పంత్ ఇంతకు ముందు ఐసీసీ టోర్నీల్లో ఆడిన అనుభవం ఉంది. కానీ, యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే మొదటి ఐసీసీ టోర్నీ. 2023 వన్డే ప్రపంచ కప్ జట్టులో, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ స్థానాల్లో ఈ నలుగురికి చోటు దక్కింది. హార్దిక్ గాయం కారణంగా దూరం కాగా.. శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం వచ్చింది.

### వరుసగా మూడోసారి..

కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా మూడో చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్నారు. 2013లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. ఆ జట్టులోనే ఈ ముగ్గురు సైతం ఉన్నారు. టీమిండియా 2017లోనూ చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరిన జట్టులోనూ ముగ్గురు ఉన్నారు. తాజాగా ఈ ఏడాది జరుగనున్న ఐసీసీ ఈవెంట్‌లోనూ ఆడనున్నారు. వీరితో పాటు ప్రస్తుత జట్టులో చాంపియన్స్ ట్రోఫీ ఆడిన అనుభవం ఉన్న ఏకైక ఆటగాడు హార్దిక్ పాండ్యా మాత్రమే. హార్దిక్ 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టులో ఉన్నాడు. మిగతా 11 మంది ఆటగాళ్లు తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీ ఆడబోతున్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com